

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడే బాధ్యత మాది
- ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా
3

ఏలేరు వరద జగన్ సృష్టించిన విపత్తే...
- ఎమ్మెల్యే సోమిరెడ్డి
6

# మనిషివా.. జగనువా!?



- హిపోక్రసీ పరామర్శలపై జోకులేస్తోన్న జనం
- అసమర్థతను బయటపెట్టుకుంటున్న వైసీపీ నేత
- 'జగనే ఉండివుంటే' అంటూ విధ్వంసాన్ని గుర్తుచేస్తోన్న వైనం
- ఫ్యాను పార్టీ మాటలకు బెంబేలెత్తిన వరద బాధితులు
- గడచిన మూడునెలల్లో చేయాల్సిందేదీ చేయలేదు
- ప్రభుత్వానికి మాత్రం.. పనికిరాని హితోపదేశాలు
- పిచ్చి ప్రవర్తనతో పరువు తీసుకుంటున్న జగన్

2 లో

గోబెల్స్ ప్రచారాలకు జగన్‌రెడ్డి మామ వరుస! కేవలం అసత్యాలనే మ్యానుఫ్యాక్చర్ చేసే బ్లూ ఇండస్ట్రియలిస్టు!! తన కార్ఖానాలో తయారైన అసత్యాలను కొంగొత్త మోసాలతో అమాయక ప్రజలకు అంటగట్టగలిగే భ్రష్ట పొలిటీషియన్! అంతటి ఘనత.. భూమ్మీద కేవలం జగన్‌రెడ్డికే ఉంది. ఇది ఎవరో అన్నదీ కాదు, ఇంకెవరో చెప్పిందసలే కాదు. తనంతట తానుగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే చెప్పుకున్న మనోవాక్కులివి. ఏలేరు వరద ముంపు బాధిత గ్రామాల్లో 'పరామర్శ పర్యటన' పేరిట బురదకు దూరంగా తిరిగిన జగన్‌రెడ్డి.. పోతూపోతూ పలికిన పిచ్చి మాటలు. వేసిన వెర్రి చేష్టలు! రాజకీయాలకు రాక ముందునుంచీ ఏదీ నిజం చెప్పడానికి ఇష్టపడని జగన్‌రెడ్డి.. ఏలేరు ముంపు ప్రాంత పర్యటనలోనూ అదే ఆచరించాడు, అనుసరించాడు. కాకపోతే.. తను చేసిన పాపాలు, దుర్మార్గాలను ప్రత్యర్థులకు అన్వయించి చెప్పడంలో దిట్టయిన జగన్.. -ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ముఖ్యమంత్రికి అన్వయించి అక్కసు ప్రదర్శించాడంతే. అందుకే -ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ ఎమ్మెల్యే జగన్ చేసిన లేకి వ్యాఖ్యలపై.. పొలిటికల్ సర్కిల్స్ జోకులు పేలుతున్నాయి.

## పొలిటికల్ పెన్‌కౌంటర్



వైద్య విద్యకు రేటుపెట్టి సీట్లు అమ్ముకోవాలని చూసిన వైసీపీ.. అధికారం కోల్పోయి అవకాశం చేజారడంతో.. ప్రజా ప్రభుత్వంపై అసత్యాలను గుమ్మరిస్తోంది. మెడికల్ సీట్లు విషయంలో చంద్రబాబు ప్రభుత్వం చెత్త నిర్ణయాలు తీసుకుంటుందంటూ -తమ హయాంలోని నిర్ణయాలను కప్పిపుచ్చడానికి మాజీమంత్రి సీదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.

'మెడికల్'పై లేనిపోని
సొల్లెందుకు సీదిరి!
ఐదేళ్లగ నిర్వాకం..
చేసినట్టి.. మాదిరి!?

సీటుకొక్క రేటు పెట్టి
యాపారం చేస్తిరిగా..!
యవ్వారం సాగలేదు..
విషంగక్కు చూస్తిరిగా.!!

ఎడ్డెమంటె తెడ్డెమంటు..
ఎన్నాళ్లని ఎగదీత!
పదునులేని విమర్శలతో
ఫ్యానుగాళ్ల సాగదీత!!

ద్రోహాలు.. దోపిడీలో
మీకు ఇలలో సాటెవరు?
చంద్రబాబ సచ్ఛీలత
కాలిగోట్కి సరిపోరు!?

-మహాదేవ

## ఉన్నత విద్యను తిరిగి గాడిలో పెట్టే చర్యలు

- గత ఐదేళ్లలో నిర్వీర్యం చేశారు
- ద్రవిడ వర్శిటీ సిబ్బంది జీతాల బకాయిలు విడుదల
- మంత్రి లోకేష్ స్పష్టీకరణ



- వివరాలు 3 లో..

ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి

## మంత్రి లోకేష్ ఆర్థిక సహాయం

- ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ. 3 లక్షల అందజేత
- ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టోర్నమెంట్లలో పాల్గొనేందుకు చేయూత
- మంత్రి లోకేష్‌కు కేతావత్ చరణ్ నాయక్ కృతజ్ఞతలు

3



## ఏడాది లోగా గన్నవరం విమానాశ్రయ కొత్త టెర్మినల్

- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- విజయవాడ-ఢిల్లీ ఇండిగో సర్వీసు ప్రారంభం
- దుబాయ్, సింగపూర్ సర్వీసులకు కృషి
- విమానాశ్రయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

4



## సాధారణ స్థితికి ముంపు ప్రాంతాలు

- అన్ని డివిజన్లలోనూ వరద నీరు తొలగించాం
- పారిశుద్ధ్య పనులు కూడా పూర్తి
- ప్రభుత్వ సహాయ చర్యలపై బాధితుల సంతృప్తి
- హ్యాట్సాఫ్ సీఎం చంద్రబాబు అంటున్నారు
- మంత్రి నారాయణ వెల్లడి



5 లో

## ఆ వదంతులు నమ్మొద్దు

- బుడమేరుకు మళ్లీ వరదంటూ పుకార్లు పుట్టిస్తున్నారు
- విజయవాడ సేఫ్‌గా ఉంది
- స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న అధికారులు

చైతన్యరథం

# మనిషివా.. జగనువా!?

అమరావతి (చైతన్య రథం): గోబెల్స్ ప్రచారాలకు జగన్‌రెడ్డి మామ వరుస! కేవలం అసత్యాలనే మ్యానుఫ్యాక్చర్ చేసే బిగ్ ఇండస్ట్రియలిస్టు!! తన కార్ఖానాలో తయారైన అసత్యాలను కొంగొత్త మోసాలతో అమాయక ప్రజలకు అంటగట్టగలిగే భ్రష్ట పొలిటీషియన్! అంతటి ఘనత.. భూమ్మీద కేవలం జగన్‌రెడ్డికే ఉంది. ఇది ఎవరో అన్నదీ కాదు, ఇంకెవరో చెప్పిందసలే కాదు. తనంతట తానుగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే చెప్పుకున్న మనోవాక్కులివి. ఏలేరు వరద ముంపు బాధిత గ్రామాల్లో 'పరామర్శ పర్యటన' పేరిట బురదకు దూరంగా తిరిగిన జగన్‌రెడ్డి.. పోతూపోతూ పలికిన పిచ్చి మాటలు. వేసిన వెర్రి చేష్టలు! రాజకీయాలకు రాక ముందునుంచీ ఏదీ నిజం చెప్పడానికి ఇష్టపడని జగన్‌రెడ్డి.. ఏలేరు ముంపు ప్రాంత పర్యటనలోనూ అదే ఆచరించాడు, అనుసరించాడు. కాకపోతే.. తను చేసిన పాపాలు, దుర్మార్గాలను ప్రత్యర్థులకు అన్వయించి చెప్పడంలో దిట్టయిన జగన్.. –ప్రజల నమ్మకాన్ని దూరగొన్న ముఖ్యమంత్రికి అన్వయించి అక్కసు ప్రదర్శించాడంతే. అందుకే –ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ ఎమ్మెల్యే జగన్ చేసిన లేకి వ్యాఖ్యలపై.. పొలిటికల్ సర్కిల్స్ జోకులు పేలుతున్నాయి.

ప్రజల చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది జగన్. ప్రతిపక్ష హోదాకూడా దక్కని బలానికి దిగజారింది జగన్. అధికారం కోల్పోయి నెలలు గడుస్తున్నా.. ఇంకా తానే ముఖ్యమంత్రినన్న భ్రమలనుంచి బయటకు రాకుండా.. తెంపరితనపు వ్యాఖ్యలకు దిగడం జగన్ మానసిక స్థితిని తేటతెల్లం చేసేదే. కనీసం విపక్ష హోదా దక్కించుకోలేని అసమర్థ జగన్.. మాజీ ముఖ్యమంత్రిగా తాను చేయాల్సిన పనులు చేయకుండా –ముఖ్యమంత్రి చంద్రబాబు ఏంచేయాలో పాఠాలు చెప్పడం రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ట. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఎంతటి విధ్వంసానికి గురి చేశాడన్నది ప్రజలిచ్చిన తీర్పులోనే స్పష్టమైంది. విపత్తుకాల పరిణామాలకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణమన్న దృశ్యాలు కళ్లకు కనిపిస్తున్నా.. ఆ విమర్శను జీర్ణించుకోలేకపోతున్న జగన్.. మొత్తం ప్రజా సమాజంపైనే విషం జిమ్మడానికి తెగించడం.. విజయవాడ, ఏలేరు వరదప్రాంత పర్యటనల్లో మరోసారి కనిపించింది. తనకు ఓటేయలేదన్న అక్కసుతో లక్షలాది ప్రాణాలనే రిస్క్‌లో పెట్టడానికి కుట్రపన్నిన అభియోగాలు తుపానుమాదిరి చుట్టుముడుతుంటే.. 'జెను' అనేందుకు తగిన సాక్ష్యాలు వరదలా కళ్లకు కనబడుతుంటే.. –నిర్మాణాత్మక పాత్రతో మచ్చలేని రాజకీయాన్ని ప్రదర్శించాల్సిన జగన్.. ప్రజలెన్నుకున్న పాలకుడిపై బురదజల్లే ప్రయత్నాలకు పాల్పడటం భ్రష్ట రాజకీయాన్ని పెంచిపోషించడమే! ప్రజలు నమ్మకంగా అధికారం కట్టబెట్టినపుడు విధ్వంస రాజకీయంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు జగన్. ఐదేళ్ల పాలనపై విసుగుతో అదే ప్రజలు కసిగా గద్దె దింపేసిన మరుక్షణంనుంచే –ప్రజా ప్రభుత్వంపై బురద జల్లడం మొదలెట్టాడు. సచ్చీల రాజకీయాలపై జగన్‌కు ఏమాత్రం గౌరవంలేదని చెప్పడానికి ఇదొక నిదర్శనం. గురివింద నలుపు తనకింద పెట్టుకుని.. ప్రజా ప్రభుత్వాధినేత చంద్రబాబుకు పనికిరాని హితోపదేశాలు చేయడం.. ఎమ్మెల్యేగా అతను చేయాల్సిన పనులపై దృష్టి పెట్టకపోవడమే. తను చేయాల్సింది చేయకుండా.. ఎదుటివాళ్లు ఏంచేయాలో నీతులు చెప్పేవాళ్లను ఏమంటారు..? ఇదే –ప్రజలు, పొలిటికల్ సర్కిల్స్‌లో జోకులవుతున్నాయి. నడపడానికేమీలేని వైసీపీని బలవంతంగా నడుపుతున్న జగన్ తక్షణం గ్రహించాల్సింది తాను చేసిన, చేస్తోన్న తప్పులే!



- హిపోక్రసీ పరామర్శలపై జోకులేస్తోన్న జనం
- అసమర్థతను బయటపెట్టుకుంటున్న వైసీపీ నేత
- 'జగనే ఉండివుంటే' అంటూ విధ్వంసాన్ని గుర్తుచేస్తోన్న వైనం
- ఫ్యాను పార్టీ మాటలకు బెంబేలెత్తిన వరద బాధితులు
- గడచిన మూడునెలల్లో చేయాల్సిందేదీ చేయలేదు
- ప్రభుత్వానికి మాత్రం.. పనికిరాని హితోపదేశాలు
- పిచ్చి ప్రవర్తనతో పరువు తీసుకుంటున్న జగన్

## గడచిన మూడు నెలల్లో..

ప్రభుత్వంమీద పడి ఏడ్వటం జగన్‌కు, వైసీపీ పరివారానికి కొత్తకాదు. ప్రతిపక్ష హోదా దక్కకున్నా.. రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక పాత్ర పోషించిన ఘట్టం గత మూడు నెలల కాలంలో ఒక్కటీ లేదు. ఎన్డీయే సర్కారు గద్దెనెక్కిన దగ్గర్నుంచీ.. ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థలను నాశనం చేశారు. రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదన్న లేకి విమర్శలు తప్ప.. ప్రభుత్వం చేపట్టిన విధానాలపై మాట్లాడిందే లేదు. వైసీపీ పాలనా హయంలో అనుసరించిన విధ్వంస విధానాలను ఎన్డీయే ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నది జగన్ ప్రశ్న. తన పాలనా విధానాలను ప్రజలు తిప్పికొట్టారన్న ఇంగితం లేకుండా.. వైఫల్య విధానాలనే తన మార్కుగా పదేపదే చెప్పుకోవడం జగన్ రాజకీయ అపరిపక్వతకు నిలువుటద్దం. 'ఇప్పుడే కనుక జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే..' అన్న పరమ చెత్త పాచిపోయిన క్రిష్ణ డైలాగు పట్టుకుని.. పదేపదే ప్రజలకు వినిపిస్తూ తన అజ్ఞానాన్ని తనే బయటపెట్టడం విడ్డూరం. ప్రభుత్వాధినేతగా జగనుంటే ఏం జరుగుతుందో.. ఒకసారి అధికారమిచ్చి రాక్షస పాలన ఎదుర్కొన్న ప్రజలకు తెలీంది కాదు. మళ్లీ జగన్‌కు అధికారమిస్తే ఏం జరుగుతుందో ముందే గ్రహించి.. ప్రజలు కసిగా ఓట్లువేసి దించేశారన్న స్పృహ జగన్‌కు లేకపోవడం విచారకరం. తన పాలనా వైఫల్యం వల్ల సాధారణ వరద సైతం విపత్తుగా పరిణమించిందన్న కనీస ఆలోచనలేని జగన్.. అదే వరద ప్రాంతాలకు వెళ్లి తన ప్రభుత్వ గొప్పలు చెబుతుంటే.. ప్రజలు విస్తుబోతున్నారు. ఐదేళ్లు అధికారంలోవుండి నదుల కరకట్టలను నిర్లక్ష్యం చేసి, వాగు గర్భాలనే మింగేసిన తన పాపాలకు.. రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభుత్వం బాధ్యత వహించాలన్నట్టు జగన్ మాట్లాడటం –వైసీపీ తెంపరి రాజకీయాలకు కుంపటి లాంటిదే!

## పిచ్చోడి చేతికి రాయిచ్చినట్టే..!

ఇలాఇలాఇలాఇలాలాలాలా, వచ్చెయ్‌వచ్చెయ్‌చ్చెయ్‌చ్చెయ్... ఇదీ పబ్లిక్‌లో జగన్ పిచ్చి చేష్టలు. తన పాలనా వైఫల్యాలతో ప్రజలను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టిన జగనే.. వరదలో నానుతున్న ప్రజల పరామర్శకు వెళ్లి.. ప్రదర్శించిన పిచ్చి చేష్టలివి. జల విలయాన్ని ఎదుర్కోడానికి వరదకు ఎదురెళ్లి అహర్నిశలూ శ్రమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుపై బురదజల్లేందుకు జగన్ ఎంచుకున్న విమర్శల మార్గం –ఈ పిచ్చి చేష్టలే! ఒకపక్క ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ప్రజల తరఫున ప్రశ్నించడానికి తనకు విపక్ష హోదా ఇవ్వాలంటూ పనికిమాలిన డిమాండ్‌పై పోరాటం చేస్తున్న జగనే –తమను ఆదుకున్న ప్రభుత్వంమీద తమముందే వెటకారం చేస్తుంటే విస్తుపోవడం వరద బాధితుల పనైంది. ఇటు విజయవాడలో.. అటు ఏలేరులో కనీసం గట్టుదిగకుండా కబుర్లు చెప్పిన జగన్.. పనిచేసే ప్రభుత్వంమీద చేస్తోన్న లేకి వ్యాఖ్యలను బాధితులు జీర్ణించుకోలేకపోయారు. తాను ముఖ్యమంత్రి హోదాలో ఉన్నానన్న విషయాన్ని పక్కనపెట్టి.. ప్రభుత్వం మొత్తాన్ని వరదలోకి దింపి.. పదిరోజులపాటు బాధితుల కోసమే పనిచేసిన చంద్రబాబుపట్ల జగన్ అమర్యాదకర ప్రవర్తన.. రాజకీయ విజ్ఞులనే విస్తుబోయేలా చేసింది. 'అతను రాజకీయాలకు అనర్హుడు' అంటూ అనుభవజ్ఞుడు చంద్రబాబు ఎందుకు వ్యాఖ్యానించారో –జగన్ తన పచ్చి, పిచ్చి ప్రవర్తనతో నిరూపించుకున్నట్టయ్యింది.

## జగనంటేనే.. అదో టైపు!

ముఖ్యమంత్రిగా నాల్గవసారి బాధ్యతలు తీసుకున్న వెంటనే.. మిగతా రాజకీయ పక్షాలకు చంద్రబాబు చేసిన సూచన –రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్రాభివృద్ధికి విధానపరమైన చర్చలు స్వాగతిద్దామని. అదోటైపు జగన్‌కు అందులోని అంతరార్థం అర్థంకాలేదు. అందుకే –తన పిచ్చి చేష్టలతో ప్రభుత్వాన్ని గేలి చేయడమే తప్ప.. రాష్ట్రానికి పనికొచ్చే గొప్ప సూచనో.. ప్రజలు కోరికను డిమాండ్‌గానో ప్రభుత్వంముందు పెట్టలేకపోయాడు. మామూలు పరిస్థితులు ఎలావున్నా.. ఎదురైన విపత్తును సమష్టిగా ఎదుర్కోవాలన్న పిలుపును ఇవ్వలేకపోయాడు. తనకు మరోసారి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టని ప్రజలపై కక్షగట్టినట్టే జగన్ ప్రవర్తన కనిపిస్తోంది. విపత్తు సమయంలో ప్రజలకు ఏవిధమైన ప్రత్యామ్నాయం కల్పించాలి, ప్రభుత్వపరంగా కనిపిస్తోన్న లోపాలేంటి? ఎలాంటి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం? అన్న అంశాలపై తన పార్టీ ఆలోచనను ప్రభుత్వానికి నివేదించిందే లేదు. భవిష్యత్‌లో ఇలాంటి విపత్తులు ఏపీని చుట్టుముట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా –ప్రభుత్వానికి ఎలాంటి సూచనలు చేయలేదు. వరద బాధితుల పరామర్శకు వెళ్లి.. పిచ్చి చేష్టలు, పిల్ల చేష్టలకు పాల్పడటం తప్ప.. వైసీపీనుంచి బాధిత ప్రజలకు ఉపశమనాన్నిచ్చే ఏ అంశాన్నీ జగన్ టచ్ చేయలేదు. ప్రజలను పరామర్శిస్తున్నాన్న వంకతో.. వరదను రాజకీయం చేయడానికే బురదలోకి దిగిన జగన్ –తన ప్రవర్తనతో తనమీద తనే బురదజల్లుకున్నారు. పేదలు, పెత్తందారుల మధ్య యుద్ధమంటూ ఎన్నికలకు ముందునుంచే సమాజాన్ని రెండుగా చీల్చిన జగన్.. ఓటమి తరువాత తన పెత్తందారీ ప్రవర్తనతో అసలు స్వరూపం బయటపెట్టుకుంటున్నాడు. ప్రజలు తమ తీర్పును చెప్పేసిన నేపథ్యంలో.. రాజకీయాలకు తావులేని రాష్ట్రాభివృద్ధిపై దృష్టిపెడదామన్న చంద్రబాబు సూచనను గౌరవంగా స్వీకరించలేకపోయిన జగన్.. పదేపదే తన దుష్ట భ్రష్ట రాజకీయాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాడు. అందుకు గత మూడు నెలల కాలంలో లెక్కలేనన్ని ఉదంతాలు. నిర్వీర్యమైన ఏపీని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎలా మెరుగుపర్చాలి, రాష్ట్రానికున్న అభివృద్ధి అవకాశాలేంటి?, విపత్తురహిత ఏపీని ఎలా నిర్మించాలన్న అంశాలపై ప్రజా ప్రభుత్వం పరుగులు తీస్తుంటే.. అవకాశాన్ని సృష్టించుకుని ప్రభుత్వంపై బురద జల్లడానికి జగన్ ప్రయత్నించడం సిగ్గులేని రాజకీయమే.

భవిష్యత్‌లో మరోసారి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మహానగరానికే ముప్పని. కనీసం 15 లక్షల క్యూసెక్కుల వరదను ఎదుర్కొనే స్థాయికి బ్యారేజ్‌ను పెంచుకోవడం, ఎగువ ప్రాంతంలో మరో బ్యారేజ్ నిర్మాణం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతుంటే.. వెక్కిరింపులు, వెటకారంతో విపరీత ప్రవర్తనాహార్యాన్ని ప్రజలముందు ప్రదర్శించడం... జగన్ స్థాయిని తేటతెల్లం చేసేదే. వరదలనుంచి ఏపీకి ఎలాంటి శాశ్వత రక్షణ కల్పించాలి.., ఇలాంటి ప్రణాళిక రూపొందించడానికి ప్రభుత్వాన్ని ఎలా చైతన్యపర్చాలి..., డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రణాళికపై నిర్మాణాత్మక సూచనలు అందించాల్సిన రాజకీయ పార్టీ.. కేవలం పాలకపక్షంపై బురద చల్లడానికే పరిమితం కావడం.. వైసీపీ విజ్ఞతకే వదిలేయాల్సిన అంశం.

మహా నగరాలకు ముప్పు పెరుగుతోంది. గత కొన్నేళ్లలో దేశంలో కనిపిస్తోన్న పరిస్థితి అది. అటు ముంబయి, ఇటు గుజరాత్, మరోపక్క హైదరాబాద్.. ఇప్పుడు విజయవాడ. భవిష్యత్‌లో ఇలాంటి ముప్పునుంచి నివారణకు ఎలాంటి రక్షణ కవచాన్ని నిర్మించుకోవాలన్న అంశంపై ప్రజల తరఫున నిలబడాల్సిన వైసీపీ.. ప్రజా ప్రభుత్వం రూపొందిస్తున్న దీర్ఘకాలిక ప్రణాళికకు అడ్డుపడటాన్ని ప్రజలే అడ్డుకోవాలి. ఏలేరు ఆధునీకరణ పనులను వైసీపీ చేపట్టలేకపోవడానికి రైతులే కారణమంటూ.. ఏలేరు ముంపు బాధితుల మందే జగన్ ప్రకటించడానికి మించిన అజ్ఞానం ఇంకెక్కడా ఉండదు. చేతగాని దద్దమ్మ సమాధానలతో ప్రజలనే బుకాయిస్తూ.. పనిచేసే ప్రభుత్వానికి అడ్డుపడుతున్న జగన్‌ను రాజకీయాలనుంచి శాశ్వతంగా తరిమికొట్టడం ప్రజల బాధ్యత. అది ఎంత తొందరగా సాధ్యమైతే.. ఏపీ రాష్ట్రానికి అంత శ్రేయస్కరం.



## ఉన్నత విద్యను తిరిగి గాడిలో పెట్టే చర్యలు

- గత ఐదేళ్లలో నిర్వీర్యం చేశారు
- ద్రవిడ వర్శిటీ సిబ్బంది జీతాల బకాయిలు విడుదల
- మంత్రి లోకేష్ స్పష్టీకరణ

అమరావతి(చైతన్యరథం): గత ఐదేళ్లలో జగన్ సర్కారు నిర్వీర్యం చేసిన ఉన్నత విద్య రంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుప్పం ద్రవిడ యూనివర్శిటీ సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి గత పాలకులు రాక్షసానందం పొందారన్నారు. ఈ విషయాన్ని అక్కడి ఉద్యోగులు తన దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రూ.2.86 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి

# మంత్రి లోకేష్ ఆర్థిక సహాయం





- ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ. 3 లక్షల అందజేత
- ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టోర్నమెంట్లలో పాల్గొనేందుకు చేయూత
- మంత్రి లోకేష్‌కు కేళావత్ చరణ్ నాయక్ కృతజ్ఞతలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేళావత్ చరణ్‌నాయక్.. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో జరగనున్న ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ రూ.3 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. ఆస్ట్రేలియాలో అక్టోబర్ నెల 16 నుంచి 20 వరకు, న్యూజిలాండ్‌లో అక్టోబర్ నెల 23 నుంచి 26 వరకు జరగనున్న ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ పోటీల్లో చరణ్ నాయక్ పాల్గొననున్నారు.

ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్ ను కలిసి రెండు దేశాలలో పాల్గొనడానికి కావలసిన ఆర్థిక సాయం చేయాలని కోరారు. స్పందిం చిన మంత్రి నారా లోకేష్ ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని చరణ్ నాయక్‌కు భరోసా ఇచ్చారు. వెంటనే ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా చరణ్ నాయక్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్ కు చరణ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ కేళావత్ చరణ్ నాయక్ ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని అన్నారు.

ఆస్ట్రేలియా, న్యూజి లాండ్ పోటీల్లో రాణించి దేశానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ మొదటి నుంచి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. గతనెలలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు రూ. 3 లక్షలు సాయం చేయగా ఆమె గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాలను గుర్తించేందుకు మంత్రి లోకేష్ కీడ్రాపోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా మంగళగిరి, తాడేపల్లిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో

# స్వల్ప ప్రమాదం

- వెంటనే అప్రమత్తమైన యాజమాన్యం
- త్వరితగతిన చర్యలు చేపట్టిన పోర్టు ఫైర్ సిబ్బంది
- పొగలు వ్యాప్తి చెందిన కంటైనర్‌లో ఒక బాక్స్‌లోని లిథియం బ్యాటరీలు దగ్ధం
- ఘటన జరిగిన వెంటనే ఆరా తీసిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖపట్నం: విశాఖ కంటైనర్ టెర్మినల్ (వీసీటీపీఎల్)లో శనివారం మధ్యాహ్నం స్వల్ప ప్రమాదం చోటు చేసుకుంది. లిథియం బ్యాటరీ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో పొగలు రావటంతో పోర్టు ఫైర్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి వాటిని అదుపు చేయటంతో ప్రమాదం తప్పిందని వీసీటీపీఎల్ యాజమాన్యం తెలిపింది. లిథియం బ్యాటరీ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్‌లోని ఒక బాక్స్‌లో ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో సంబంధిత అధికారులు పోర్ట్ ఫైర్ విభాగాన్ని అప్రమత్తం చేసి, వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టారు. పొగ రావడంతో అప్రమత్తం అయిన సంబంధిత టెర్మినల్ సిబ్బంది ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. త్వరితగతిన పోర్టు ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో పొగలను అదుపు చేశారు. ఈ ఘటన పట్ల ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టెర్మినల్ పేర్కొంది. చైనా నుండి కోల్‌కతా వెళ్లాల్సిన కంటైనర్ లోడ్ గత నెల 28న విశాఖకు చేరిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసి పోర్టు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది.

# స్టీల్‌ప్లాంట్‌ను కాపాడే బాధ్యత మాది

### - ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడే బాధ్యత తమదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరానికి శనివారం విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో కలిసి వెళ్లిన పల్లా శ్రీనివాస్ వారికి సంఘీభావం తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తాం.. లేదంటే పదవులకు రాజీనామా చేసి మీతో కలిసి దీక్షల్లో కూర్చుంటామని పల్లా స్పష్టం చేశారు. త్వరలోనే కేంద్రం నుంచి నిధులు వస్తాయి, స్టీల్ ప్లాంట్ పునరుద్ధరిస్తామన్నారు.

గాజువాకలో భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు భరోసాగా ఉంటామని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిసి విషయం చెప్పానని గుర్తుచేశారు. కుమారస్వామి విశాఖ ప్లాంట్ సందర్శనలో స్టీల్‌ప్లాంట్‌కు మంచి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి న్యాయం చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ సమస్యలను పరిష్కరించాలంటే కార్మికుల కృషి చాలా ముఖ్యమని అన్నారు.స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కరించకపోతే తాము పదవులకు రాజీనామా చేస్తామని శ్రీభరత్ స్పష్టం చేశారు.

**విజయసాయికి గంటా కౌంటర్**

స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్‌కు భీమిలి ఎమ్మెల్యే గంటా కౌంటర్ ఇచ్చారు. ప్రతిదాన్ని రాజకీయం చేయడం విజయసాయిరెడ్డికి అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాను ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మేట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. దానిని స్పీకర్ కూడా ఆమోదించారన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ఎంపీగా ఉన్న విజయ్‌సాయి రెడ్డి రాజీనామా చేయలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్‌ప్లాంట్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర మంత్రి కుమారస్వామిని రప్పించి.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని స్పష్టం చేశారని తెలిపారు. స్థానిక ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నారన్నారు. విజయసాయిరెడ్డి రాజకీయాలు చేయాలనుకుంటే.. వేరేలా చేసుకోవడం మంచిది అంటూ హితవుపలికారు. విజయసాయి రెడ్డికి స్టీల్‌ప్లాంట్ వ్యవహారంపై చిత్తశుద్ధి ఉంటే ఆనాడే రాజీనామా చేసి ఉంటే బాగుండేదన్నారు. విజయసాయిరెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# గనుల వెంకటరెడ్డి కోసం ఏసీబీ గాలింపు

- రూ. 2,500 కోట్ల మేర అక్రమాలు
- ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా కేసులో ఆరోపణలు
- కేసు నమోదైనప్పటి నుంచి అజ్ఞాతంలోకి
- ఏపీ, తెలంగాణతోపాటు చెన్నైలోనూ గాలింపు

అమరావతి(చైతన్యరథం): ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ సన్నిహితుడు, గనుల శాఖ మాజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి కోసం ఏసీబీ అధికారులు విస్తృతంగా గాలిస్తున్నారు. గురువారం ఆయనపై కేసు నమోదు కాగా, అప్పటి నుంచి మూడు బృందాలు ఆయన కోసం వెతుకుతున్నాయి. ఏపీతోపాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులోనూ ఆయన కోసం గాలిస్తున్నారు.

గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు చెన్నై, తిరుపతి, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు, కొర్లకుంట, తదితర గ్రామాల్లోని ఆయన నివాసాలతోపాటు రైల్వే కోడూరులోని ఆయన అత్తగారి ఇంట్లోనూ సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక కాంట్రాక్టు నిర్వహణలో రూ. 2,500 కోట్ల మేర అక్రమాలు జరిగినట్టు ఏసీబీ గుర్తించింది. కేసు నమోదైన వెంటనే వెంకటరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో గనుల శాఖలో ఆయన సన్నిహితులను ఏసీబీ విచారించింది.

# ఏడాది లోగా గన్నవరం విమానాశ్రయ కొత్త టెర్మినల్



- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి
- విజయవాడ - ఢిల్లీ ఇండిగో సర్వీసు ప్రారంభం
- దుబాయ్, సింగపూర్ సర్వీసులకు కృషి
- విమానాశ్రయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

విజయవాడ(చైతన్యరథం): గన్నవరం విమానాశ్రయం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం గన్నవరం విమానాశ్రయంలో అప్రోచ్ రహదారిని, విజయవాడ-ఢిల్లీ ఇండిగో సర్వీసును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 3 నెలల్లోనే 4 కొత్త సర్వీసులు ఏర్పాటు చేసుకున్నామన్నారు. షార్జాకు ప్రస్తుతం సర్వీసులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దుబాయ్, సింగపూర్‌కు సర్వీసులు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా కనెక్టివిటీని పెంచుతున్నాం. రాష్ట్రంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెంచేందుకు కృషి చేస్తున్నాం. అక్టోబర్ 26న విజయవాడ నుంచి పుణెకు కొత్త సర్వీసు ప్రారంభించనున్నాం. ఏడాదిలోగా గన్నవరం ఎయిర్ పోర్టు కొత్త టెర్మినల్ ప్రారంభిస్తాం. దేశంలో కొత్తగా మరో 200 విమానాశ్రయాల ఏర్పాటు లక్ష్యంగా కృషి చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

### విస్తరణ పనులు వేగవంతం చేయాలి

విజయవాడ విమానాశ్రయ విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు, సాధారణ పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర అధికారులతో కలిసి విజయవాడ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ విజయవాడ విమానాశ్రయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యత కింద చేపడుతున్నామన్నారు. 2025 జూన్ నాటికి అన్ని పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. విమానాశ్రయ అభివృద్ధి పనులు ఇప్పటి వరకు 52 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నిధులు, మెటీరియల్ కొరత లేదని అయినప్పటికీ ఆలస్యానికి గల కారణాలపై ఆరా తీశారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పనులు కొంతమేర మందగించాయని, వేగవంతం చేసి నిర్దేశిత సమయానికి పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. జరుగుతున్న పనులకు సంబంధించి ఒక వాట్సాప్ గ్రూప్ రూపొందించి దానిలో ప్రతిరోజు జరుగుతున్న పనుల పురోగతిని పోస్ట్ చేస్తూ తనకు వివరించాలని కేంద్ర మంత్రి సూచించారు. పనులు పూర్తయ్యేంతవరకు నెలకు ఒకసారి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షిస్తామన్నారు. విజయవాడ విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నిర్దిష్ట ప్రమాణాలుంటేనే వైద్యకళాశాలల్లో ప్రవేశాలు



- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు
- ఆరోగ్యశ్రీకి వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టారు
- గతం మరిచి ఇప్పుడు విమర్శలు
- వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మండిపాటు

రాజమండ్రి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.8,840 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటే, రూ.2120 కోట్ల పనుల మాత్రమే ఖర్చు చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దాంట్లో కూడా రూ.700కోట్లు బకాయిలు పెట్టారని తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్మించిన వైద్యకళాశాలను,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని శనివారం మంత్రి సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ పులివెందుల మెడికల్ కళాశాలలో సీట్లు అడ్డుకున్నారని జగన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమన్నారు. కళాశాల నిర్మాణం కాకుండా, వసతులు లేకుండా ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. నూతన వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ లేకుండా విద్యార్థులకు ఏ విధంగా వైద్యవిద్య అందిస్తారన్నారు. వైద్యవిద్య అందించాలంటే కొన్ని ప్రమాణాలుంటాయని..అవి పాటించకుండా చేస్తే ప్రజల ప్రాణాలతో ఆడుకున్నట్టే అని అన్నారు. రాష్ట్రంలో 12 వైద్య కళాశాలల్లో రాబోయే ఏడాది నుంచి విద్యార్థుల ప్రవేశాలు చేపడతామన్నారు.

ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, సిబ్బందికి జీతభత్యాలు ఇచ్చే విషయాన్ని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాజమండ్రి జీజీహెచ్‌లో 304 మంది వైద్యులు, వైద్య సిబ్బంది ఉండాల్సి ఉండగా 180మంది మాత్రమే ఉన్నారన్నారు. ఆసుపత్రిలో 98 మంది సూపర్ స్పెషాలిటీ పోస్టులు ఉండగా, 28 ఖాళీలు ఉన్నాయన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ బిల్లుల కోసం ఆసుపత్రుల యాజమాన్యాలు 13 సార్లు నోటీసులు ఇచ్చాయి. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.2500 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.652 కోట్ల బకాయిలు తాము చెల్లించామని తెలిపారు. వచ్చిన మూడు నెలల్లోనే వేలాది కోట్ల రూపాయల బకాయిలు చెల్లించడం భారమే.. కానీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. వికలత్వ ధృవీకరణకు సంబంధించి సదరం సర్టిఫికెట్ల విషయంలో సర్వే జరుగుతోందన్నారు. తప్పుడు సర్టిఫికెట్లు పెట్టిన వారి పింఛన్‌లు తొలగిస్తామన్నారు. ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చారని తేలితే వైద్యులపైనా చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో లడ్డూ వేలం

## నేడు అట్టహాసంగా గణేష్ నిమజ్జనం

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయం వినాయక మండపంలో శనివారం లడ్డూ వేలం కార్యక్రమం ఘనంగా జరిగింది. వినాయకుడి చల్లని చూపులు పడి.. బొజ్జ గణపయ్య కరచాలములో మహిమాన్వితమైన లడ్డూను దక్కించుకు నేందుకు కార్యాలయ సిబ్బంది పోటీ పడ్డారు. వేలంలో విఘ్నేశ్వరుడి లడ్డూను కైవసం చేసుకునేందుకు పోటీ పడ్డారు. వేలంపాటలో కార్యాలయ ప్రోగ్రాం కమిటీ రూ.27వేలకు లంబోధరుడి లడ్డూను కైవశం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎ.వి.రమణ, దారపనేని నరేంద్ర, రాంబాబు, హర్ష, దామోదర్, సంపత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా జరగనుంది. అందరూ పాల్గొని ఏకదంతుడి ఆశీస్సులు పొందాలని నాయకులు, కార్యాలయ సిబ్బంది కోరారు.





# సాధారణ స్థితికి ముంపు ప్రాంతాలు

- అన్ని డివిజన్లలోనూ వరద నీరు తొలగించాం
- పారిశుద్ధ్య పనులు కూడా పూర్తి
- ప్రభుత్వ సహాయ చర్యలపై బాధితుల సంతృప్తి
- హ్యాట్సాఫ్ సీఎం చంద్రబాబు అంటున్నారు
- మంత్రి నారాయణ వెల్లడి

విజయవాడ(చైతన్యరథం): బుడమేరు వరద ముంపునకు గురైన నగరంలోని ప్రాంతాల్లో సాధారణ స్థితి నెలకొందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ వెల్లడించారు. ముంపునకు గురైన మొత్తం 32 డివిజన్‌లలోనూ వరద నీరు పూర్తిగా తొలగిపోయిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 14వ రోజు శనివారం జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి నారాయణ పరిశీలించారు. నగరంలోని కండ్రిక, బోస్ నగర్, జర్నలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతోపాటు పారిశుద్ధ్య పనులు జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకొంటూ వెళ్లారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో వందలాది మంది పారిశుద్ధ్య కార్మికులతో జరుగుతున్న క్లీనింగ్ పనులను, జర్నలిస్టు కాలనీలో వరద నీటిని భారీ మోటార్లతో బయటికి పంపింగ్ చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరంలోని 32 డివిజన్‌లలో వరద నీటి తొలగింపు(పంపింగ్), శానిటేషన్ పూర్తయిందన్నారు. కండ్రిక సాయిబాబా నగర్‌లో ఇళ్ల క్లీనింగ్ కోసం ట్యాంకర్ల ను ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే 25 ట్యాంకర్లు వెంటనే తీసుకురావాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. బుడమేరు వరదనీటి నుంచి ప్రజలకు విముక్తి కలిగించామన్నారు. ఇళ్ల క్లీనింగ్ కూడా పూర్తయిందన్నారు.

వరద నీటితో ఇళ్లలో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజిన్లు ఏర్పాటు చేసి శుభ్రం చేయించామన్నారు. డ్రైన్‌ల్లో ఉన్న సిల్ట్ తొలగింపు కూడా వేగంగా జరుగుతోందన్నారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో కొన్నిచోట్ల నష్టం అంచనా జరగలేదని బాధితులు చెబుతున్నారన్న మంత్రి... అలాంటి చోట్ల మరోసారి చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. వరద నీరు బయటకి వెళ్లేందుకు నున్న రోడ్డు, బైపాస్ రోడ్డు, 100 అడుగుల రోడ్లలో చాలా చోట్ల గండ్లు కొట్టామన్నారు. గండ్లు కొట్టిన చోట తాత్కాలికంగా పైప్ లైన్లు వేయాలని అధికారులకు సూచించామన్నారు. భవిష్యత్తులో రోడ్లపై నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కల్వర్టులు నిర్మిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.



### బాధితుల్లో సంతృప్తి

ప్రజలంతా ప్రభుత్వ సహాయక చర్యల పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. హ్యాట్సాఫ్ సీఎం చంద్రబాబు అంటున్నారన్నారు. మొదట్లో కొంచెం ఇబ్బంది పడినా...సీఎం, మంత్రులు, అధికారులు, పడిన కష్టం మాకు తెలుసని ప్రజలంతా మనస్ఫూర్తిగా చెబుతున్నారన్నారు. వరద సహాయక చర్యలకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజాప్రతినిధులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చాలా మంది స్వచ్ఛందంగా వచ్చి ఆహారం అందించడంతో పాటు ఇతర సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు మొత్తం 10 వేల మంది వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇతర జిల్లాల్లోని మున్సిపల్ కమిషనర్ లతో పాటు ఇతర శాఖల సిబ్బంది కూడా నిర్విరామంగా కష్టపడ్డారు. 14 రోజుల పాటు ఇబ్బంది పడిన బాధితుల్లో కొంతమంది తమ ఆవేదన వ్యక్తం చేయడంలో తప్పు లేదు. ఆపరేషన్ బుడమేరు కు సంబంధించి పలు శాఖలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలనే నిర్ణయం తీసుకుంటాం. వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నాను. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్లిన మీడియాకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాద రహిత రాష్ట్రంగా ఏపీ

- కూటమి ప్రభుత్వంలో ప్రజాసమస్యల సత్వర పరిష్కారం
- రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టీకరణ

ధర్మవరం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రమాదరహిత రాష్ట్రంగా మార్చేందుకు గట్టి చర్యలు చేపడతామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి శనివారం మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్‌రోడ్డు లో జరిగిన ప్రమాదంలో 8 మృతి చెందగా, 33 మందికి గాయపడడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున, క్షతగాత్రులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఆ కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గంలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకమైన చర్యల ద్వారా ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలిపారు. వైసీపీ పాలనలో ఆర్టీసీ కుదేలయిందన్నారు.



ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసి.. కార్మికులు, ఉద్యోగుల సమస్యలు మాత్రం పరిష్కరించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఇప్పటికే 1400 బస్సులను కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుతం 600 కొత్త బస్సులు నడుపుతున్నామని, మిగిలినవి త్వరలో రోడ్డు మీదకు వస్తాయన్నారు. అంతేకాకుండా త్వరలో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ ద్వారా నడుపుతామన్నారు. చేతివృత్తుల వారికి ఉపాధి కల్పన కల్పిస్తామన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఇప్పటికే నూరు కేంద్రాలలో అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మరికొన్ని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం లేకుండా ఎన్డీఏ ప్రభుత్వంపై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో పేరుకుపోయిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. పెన్షన్లపై ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. అతి త్వరలో రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణ సేవలు కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. విజయవాడలో ఇటీవలి వరదల్లో ముంపునకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించారన్నారు. పది రోజులపాటు కలెక్టరేట్‌లోనే ఉండి ఒకపక్క అధికారులతో నిత్యం సమీక్షిస్తూ, మరోపక్క ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ లక్షలాది మంది బాధితులకు అండగా నిలిచారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రవాణాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆ వదంతులు నమ్మొద్దు


వదంతులు నమ్మవద్దని మైకులో చెబుతున్న పోలీసులు

- బుడమేరుకు మళ్లీ వరదంటూ పుకార్లు పుట్టిస్తున్నారు
- విజయవాడ సేఫ్‌గా ఉంది
- స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న అధికారులు

విజయవాడ(చైతన్యరథం): బుడమేరుకు మళ్లీ వరద వస్తోందని, విజయవాడలోని కొన్ని ప్రాంతాలు మళ్లీ నీట మునుగుతాయని జరుగుతున్న ప్రచారం నిజం కాదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. మళ్లీ బుడమేరుకు వరద వస్తోందని జరుగుతున్న ప్రచారంలో నిజంలేదని తెలిపారు.

ఇటీవల బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరాన్ని వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ యంత్రాంగం అంతా 14 రోజులు తీవ్రంగా శ్రమించాక, విజయవాడలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బుడమేరు మళ్లీ వరద అంటూ ఆకతాయిలు శనివారం రాత్రి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. దీనిపై మంత్రి నారాయణ స్పందించారు. కొత్త రాజేశ్వరిపేట, జక్కంపూడి కాలనీల్లో ఎలాంటి వరద నీరు రాలేదని వెల్లడించారు. బుడమేరు కట్ట మళ్లీ తెగిందనేది పూర్తిగా అవాస్తమని, ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరంలేదని మంత్రి నారాయణ పేర్కొన్నారు. విజయవాడ నగర పాలకసంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర,ఈఎన్‌సీ గోపాల కృష్ణా రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమాచారం తెలుసుకున్నట్లు వివరించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అన్నారు. విజయవాడ పూర్తిగా సేఫ్‌గా ఉందని మంత్రి నారాయణ తెలిపారు.

### ఆకతాయిలపై కఠిన చర్యలు: సిసోడియా

మళ్ళీ బుడమేరుకు వరద అనేది కేవలం పుకారు మాత్రమేనని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా ఆర్ పి సిసోడియా స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన వివరాలు తెలుసుకున్నామన్నారు. సోషల్ మీడియా ప్రచారాలతో కంగారుకు లోను కావద్దని ప్రజలకు సూచించారు. ఈ ప్రచారంపై పోలీసుల కు ఫిర్యాదు చేశామన్నారు. ఆకతాయుల తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ వదంతులపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన స్పందించారు. బుడమేరుకు గండ్లు పడ్డాయన్న వదంతులు నమ్మవద్దని స్పష్టం చేశారు. పుకార్లు వ్యాప్తి చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పండుతున్న పాపం!

- నటి జెత్వానీ ఫిర్యాదుపై కేసు నమోదు
- ఏసీపీ, సీఐ సస్పెన్షన్

అమరావతి: తప్పుడు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, మహిళ అని కూడా చూడకుండా ముంబై నటి కాదంబరీ జెత్వానీని అమానుషంగా వేధించిన పోలీసు అధికారుల పాపం పండుతోంది. టెర్రరిస్టుల తరహాలో నటిని, ఆమె కుటుంబాన్ని ముంబై నుంచి తీసుకురావడం, విచారణ పేరుతో వేధించడం, అసభ్యంగా ఫోటోలు, వీడియోలు తియ్యడం. శారీరకంగా, మానసికంగా హింసించడం.. ఇలా తాడేపల్లి మాఫియా ముఠా చెప్పినట్లుగా చేసిన పోలీసు అధికారులు ఇప్పుడు పీకల్లోతు ఇరుక్కున్నారు. తనను అక్రమంగా నిర్బంధించి, వేధించారని కాదంబరి జెత్వానీ చేసిన ఫిర్యాదు మేరకు వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్, మరికొందరు అధికారులపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదయింది.

ఫోర్జరీ పత్రాలతో తనపై తప్పుడు కేసు పెట్టి, అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో అప్పటి నిఘా విభాగాధిపతి పి. సీతారామాంజనేయులు, విజయవాడ సీపీ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీ, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌పై కేసు నమోదు చేయాలని జెత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరంతా కుమ్మక్కై చట్టవిరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపించారు. శుక్రవారం రాత్రి తన తల్లిదండ్రులతో పాటు న్యాయవాదులు పీవీజీ ఉమేశ్ చంద్ర, పాల్‌తో కలసి ఆమె ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు వెళ్లి సీఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు అందజేశారు. విద్యాసాగర్ తప్పుడు ఫిర్యాదు ఇప్పించి, అప్పటికప్పుడు కేసు నమోదు చేశారు. వెంటనే నన్నూ, నా తల్లిదండ్రులను ముంబయిలో అరెస్టు చేశారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉంది. కస్టడీకి తీసుకున్న ఐదు రోజులూ నా పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. అర్ధరాత్రి కూడా ఇంటరాగేషన్ చేశారు. ఏ తప్పూ చేయకపోయినా, మా కుటుంబం 42 రోజులపాటు జైల్లో మగ్గింది. ఇందుకు కారకులైన ఐపీఎస్ అధికారులతో పాటు, విద్యాసాగర్‌పై కేసుపెట్టి, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో జెత్వానీ కోరారు. జెత్వానీ శనివారం కూడా ఇబ్రహీంపట్నం పీఎస్‌కు వెళ్లి పలు వివరాలు అందజేశారు.

మరోపక్క జెత్వానీ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ఆమెను వేధించిన పోలీసులపై చర్యలు ప్రారంభమయ్యాయి. విజయవాడలో పనిచేసిన అప్పటి ఏసీపీ హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణలను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఏసీపీ హనుమంతరావు జెత్వానీ కేసు తర్వాత బదిలీల్లో భాగంగా కాకినాడ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆమె పోలీసు కస్టడీలో ఉన్న సమయంలో మళ్లీ ప్రత్యేకంగా విజయవాడ వచ్చి ఆమె ఇంటరాగేషన్ లో కీలక పాత్ర పోషించారు. దర్యాప్తు అధికారిగా ఉన్న సీఐ సత్యనారాయణ కేసు పూర్వాపరాలు పరిశీలించకుండానే ఉన్నతాధికారులు చెప్పారంటూ కేసు నమోదు చేసి ఆగమేఘాలపై అరెస్టు చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇక ఈ కేసులో కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన ఐపీఎస్ అధికారులు పీ. సీతారామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలపై చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధమైంది.

# ఏలేరు వరద జగన్ సృష్టించిన విపత్తే...

- రివర్స్ టెండరింగ్ పేరుతో ఆధునికీకరణను అటకెక్కించాడు
- నేడు కూటమి ప్రభుత్వం అప్రమత్తతతోనే భారీ నష్టం తప్పింది
- నిరంతరం వరద బాధితుల మధ్యే సీఎం చంద్రబాబు ఉన్నారు
- ప్యాలెస్ జగన్మోహన్‌రెడ్డి బురద జల్లడం హాస్యాస్పదంగా ఉంది
- ఆయన ప్రవర్తన చూస్తుంటే పిచ్చి ముదిరి పాకాన పడినట్లుంది
- మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): ఏలేరు రిజర్వాయర్‌కు వరదలు జగన్ మేడ్ మిస్టేక్ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వంలో అధునికీకరణను అటకెక్కించడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని, నేడు కూటమి ప్రభుత్వం అప్రమత్తతతోనే భారీ నష్టం తప్పిందని వ్యాఖ్యానించారు. నెల్లూరులో విలేకరుల సమావేశంలో చంద్రబాబుపై జగన్‌రెడ్డి విమర్శలను తిప్పికొట్టారు. ఇటీవల భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద పోటెత్తి పొలాలు ముంపునకు గురయ్యాయి. చింతపల్లి, వై.రామవరం, కేడీపేట ప్రాంతాల్లో ఒక్క రోజు కురిసిన 15సెం.మీ వర్షంతో ఊహించని స్థాయిలో వరద వచ్చింది. 47 వేల క్యూసె క్కుల వరద ప్రవాహంతో పంటలు మునిగి రైతులు నష్టపోయారు. మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ప్రజలకు ముప్పు లేకుం డా కాపాడారు. 2003లో 42వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగి పోయాయి. 2020లో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 వేల క్యూసెక్కుల ప్రవాహానికే కాకినాడ వరకు మునిగి పోయింది. ఇప్పుడు 47 వేల క్యూసె క్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వం చాలా వరకు సఫలమైందని తెలిపారు. వరద బాధితులను పరామర్శించేందుకు టపాసులు కాల్చుకుంటూ, ముద్దు లు పెట్టుకుంటూ వెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏలేరు వరద మ్యాన్ మేడ్ మిస్టేక్ అని జగన్‌రెడ్డి అం టున్నారు... అవును అది ముమ్మాటికీ మ్యాన్ మేడ్ మిస్టేకే... ఆ మ్యాన్ జగన్‌రెడ్డే.. అది జగన్ మేడ్ మిస్టేకేనని మండిపడ్డారు.

### ఏలేరు కాలువ ఆధునికీకరణను అటకెక్కించారు..

ఏలేరు వరదకు కారణమైన కాలువలో ప్రవాహ స్థాయిని 10వేల క్యూసెక్కుల నుంచి 70వేల క్యూసెక్కు లకు పెంచేందుకు 2019లో మా ప్రభుత్వం రూ.292 కోట్ల పనులకు టెండర్ పిలిచింది. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు మొదలు పెట్టే సమయంలో మా ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలువ అధు నికీకరణ పనులను మూలనపెట్టేశారు. ఐదేళ్ల పాలన లో ఆ కాలువ పనుల జోలికే పోలేదు.. ఇదే జగన్ చేసి న తప్పిదం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని రాజకీయం చేసే జగన్‌రెడ్డికి క్యూసెక్, టీఎంసీ, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లోకు తేడా తెలియదు. వరద బాధితులను పరామర్శిం చడం కూడా చేతకాని వ్యక్తి. దోచుకునే అవకాశం లేకుండా పోయిందని కుట్ర పూరిత రాజకీయాలు మొదలుపెట్టాడని ధ్వజమెత్తారు.

### రాష్ట్రపతి పాలన కావాలా?

ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి కూటమికి 164 సీట్లు ఇస్తే ఆయనకు రాష్ట్రపతి పాలన కావాలంట. అర్జెంటుగా ఆయన సీఎం సీటులో



కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడు. జగన్‌రెడ్డి పాలనలో కీలక శాఖలైన ఇరిగేషన్, వ్యవసాయాన్ని మూతేశారు. 2014-19 మధ్య మా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విభజన కారణంగా ఆర్థిక కష్టాలున్నప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.63 వేల కోట్లు ఖర్చుపెట్టాం. 2019-24 మధ్య అదే స్థాయిలో పనులు జరగాలంటే పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. కానీ వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం రూ.20 వేల కోట్లే. ఆ నిధుల విషయంలో కూడా కోస్తా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పెద్దిరెడ్డి, చిన్నిరెడ్డితో పాటు ఆ రెడ్డి..ఈ రెడ్డి ప్రయోజనాల కోసం వాళ్లు కోరిన జిల్లాల్లో వారికే ఇచ్చి ఆ నిధులను కూడా రైతులకు ఉపయోగపడకుండా చేశారు. ఆ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి రికార్డింగ్ డ్యాన్సులు, స్టెప్పులకు పరిమితమయ్యారు. సీఎం పబ్జీ ఆటతో గడిపేశారు..ఇక ఇరిగేషన్ శాఖను పట్టించుకున్నదెవరని ప్రశ్నించారు.

### అభినందించాల్సింది పోయి విమర్శలా?

ఏలేరు రిజర్వాయర్‌పై నిరంతరం పర్యవేక్షణ జరిపి నష్ట నివారణ చేసిన ఇంజనీరింగ్ అధికారు లను అభినందించాల్సింది పోయి విమర్శించడం జగన్ సైకో నైజానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో ఇన్ని దుర్మార్గాలు చేసిన ఆయన ఇప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం విడ్డూ రంగా ఉందని మండిపడ్డారు. విజయవాడకు వెళ్లి ఆరోపణలు చేస్తాడు..ఏలేరుకు పోయి తిడతాడు. ఊహించని వరదలతో రెండు రాష్ట్రాలు మునిగి పోతే కామన్ సెన్స్ లేకుండా వికృతంగా వ్యవహ రించడం దురదృష్టకరమన్నారు. ఆయనకు ఆయన ను మ్యాడ్ అనాలో..సైకో అనాలో అర్థం కాని పరి స్థితి..పిచ్చి ముదిరి పాకాన పడటంతోనే ఇలా ఇష్ట మొచ్చినట్లు వ్యవహరిస్తున్నాడని వ్యాఖ్యానించారు.

### ఆదుకోవడంలో చంద్రబాబు.. దోచుకోవడంలో జగన్‌రెడ్డి

వరదల సమయంలో ప్రజలకు అండగా నిలవ డంలో చంద్రబాబు రోల్ మోడల్‌గా నిలిచారని, నేడు దేశమంతా ఈ విషయం చర్చించుకుంటోం దని తెలిపారు. బురద, వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా పడవలు, జేసీబీల్లో తిరుగుతూ పది రోజుల పాటు ప్రజల మధ్యే ఉన్నారు. సీఎం నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అవిశ్రాంతంగా పనిచేశారు. మంత్రులు,ఎమ్మెల్యేలు రోజుల తరబడి పొర్లు కట్టలపైనే ఉండి నష్టనివారణ చర్యలు చేప ట్టారు. ఐదేళ్లూ తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి బయట కురాని జగన్‌రెడ్డి 13 సీబీఐ, ఈడీ కేసులతో లక్షల కోట్లు దోచుకోవడంలో రోల్ మోడల్‌గా నిలిచాడని ఎద్దేవా చేశారు. వరద బాధితులకు రూ.కోటి విరా ళం ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి ప్రజాధనం దోచుకుని రూ.3.5లక్షల కోట్లు పోగేసు కుని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి రూ.కోటి మాత్రమే ఇస్తాననడం విడ్డూరంగా ఉంద న్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద ముమ్మాటికీ జగన్ మేడ్ మిస్టేకేనని స్పష్టం చేశారు.

## కామాంధులతో నిండిన...

# బురిడీల పార్టీకి భవిష్యత్ కష్టమే

దుర్బుద్ధికి తమ్ముడిలా.. దుర్మార్గులకు అన్నలా.. దుర్యోధనుడిలాంటి కీచక చక్రవర్తిలా రాజ్యమేలాలని కాలకేయుల్లాంటి కామాంధులకు ఏలికై అసూయ అబద్ధాలను పాచికలుగా చేసుకుని.. కుళ్లు కుతంత్రాలను పాములుగా మార్చి... ఓట్లు వేయలేదన్న జనంపై విషం చిమ్మేందుకు జగన్ రెడ్డి కుట్ర చేశాడు. ఓంటి కన్ను రాక్షసుడిలా.. బండ్లు బండ్లు తినే భకాసురుళ్లా బోట్లతో ప్రకాశం బ్యారేజ్‌ను ధ్వంసం చేయాలని చూశాడు. మహిషాసురుడిలాంటి మూర్ఖపు ఆలోచనలతో.. బెజవాడ మొత్తాన్ని బలిచేయాలనుకున్నాడు. ముసుగులో ప్లాన్ చేసి విజయవాడను ముంచేసే వికృత చర్యకు తెగబడ్డారు. ఈ జగన్ నాటకాలకు జగన్నాత చెక్ పెట్టడంతో బెజవాడ ప్రజల ప్రాణాలు బ్రతికి బయట పడ్డాయి. రాక్షస బోట్లను బయటకు తీసేందుకు నిర్విరామంగా శ్రమిస్తున్నారు అధికారులు, నాయకులు.

బుడబమేరు బుద్ధదవడానికి.. బలిసినోళ్ల కబ్జాలకు బలి అవ్వడానికి సుత్రదారి పాత్రదారి జగన్ రెడ్డే. బుడమేరును విస్తరించకపోవడంతోనే వరద ఉప్పొంగి జనావాసాలపై పడింది. కాలువ కట్టలపై మట్టి కొల్లగొట్టడంతోనే విజయవాడ ప్రజల కన్నీటి వ్యథకు కారణమైంది. ఇదంతా గత పిచ్చి పాలన వలనే జరిగింది. బుడమేరు విస్తరణకు చంద్రబాబు పాలనలో నిధులు ఇచ్చినా జగన్‌రెడ్డి పట్టించుకోక పోగా.. నాడు మట్టిమాఫియాకు మద్దతిచ్చి నేడు మొత్తం ముంచాడు. అంతా చేసింది తానే అయినా ప్రభుత్వంపై సిగ్గులేకుండా



చిందులేస్తున్నాడు. ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్టులు కూడా చదవలేక.. చికాకు పడుతూ.. పేడలో చీడ పురుగులా వ్యవహరిస్తున్నాడు. జగన్ వ్యవహారం చూస్తుంటే జనాలకే ఎగటు పుడుతోంది. ఇటంవంటి నాయకున్ని అనుసరిస్తున్నారంటే.. వారికి బుద్ధి జ్ఞానం ఉందో లేదో. గత ఐదేళ్లు ఉత్తుత్తి బటన్ లు నొక్కుడు తప్పా.. ఒక్క సాగునీటి ప్రజెక్టును పూర్తి చేయలేదు.. పిల్ల కాలువల్లో మట్టి కూడా తీయలేదు. ట్యాంకర్ లతో కాలువలకు నీళ్ల విడిచి సెట్టింగ్‌లతో మాయచేసే మోసగాన్ని నాయకుడిగా చేసుకుని అనుసరిస్తూ.. సెల్ఫీలకోసం పాకులాడే పిచ్చి జనాలు ఉన్నంతకాలం.. పిచ్చి పులకేసీలు పెత్తనం చేస్తూనే ఉంటారు.

నిజమైన నాయకుడు రాష్ట్ర సస్యశామం, శ్రేయస్సును కోరుకుంటాడు. ప్రజలు ఆనందంగా ఉంటే తాను సంతోషిస్తాడు. ప్రజలకు కష్టాలు వస్తే తనకు కన్నీరు వస్తుంది. అలాంటి వ్యక్తే చంద్రబాబు నాయుడు .. బుడమేరు బుసకొట్టి ముంచెత్తితే.. అంతేధీటుగా ప్రజలను కాపాడిన గొప్ప వ్యక్తి ఆయన. రైతుల శ్రేయస్సుకోసం సాగునీటి ప్రాజెక్టులు మైనర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్న మహనీయుడు చంద్రబాబు. పేదలకోసం, ప్రజలకోసం, కార్మికులకోసం కర్షకుల కోసం నిరంతరం తపన పడే వ్యక్తి ఆయన.. దీంతోనే చంద్రబాబు ప్రజల గుండెల్లో దేవుడయ్యారు. విజన్ ఉన్న నాయకుడిగా.. రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించే నవ్యాంధ్ర నిర్మాతగా. నాలుగు కాలాల పాటు ఆయన పాలననే ప్రజలు కోరుకుంటున్నారు. రాక్షమూకలను పాతాళంకు తొక్కిన వామనుడిలా.. వైసీపీని రాష్ట్ర ప్రజలు ఊడ్చేశారు. ఇక ఆ కామాంధుల, భూత ప్రేతాల బురిడీల పార్టీకి భవిష్యత్ కష్టమే.



- కె.ఎస్ జవహర్ (మాజీమంత్రి)

# తెలుగుజాతి గర్వించదగ్గ కవయిత్రి మొల్ల

- నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి
- తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం
- అచ్చ తెలుగుతో రామాయణం రచించి ధీర వనిత
- బాలికలు ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలి
- గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కాంస్య విగ్రహం
- హాజరైన మైసూరు మహారాజా చామరాజ వడియార్



విజయవాడ(చైతన్యరథం): తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడం అభి నందనయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా, ఎంపీ యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాక్షేత్రంలో ఏపీ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మాట్లాడారు. తెలుగుజాతికి విలువైన రత్నం మొల్ల అని ప్రశంసించారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవయిత్రి మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. తెలుగును భావితరాలకు అందించాలని, ప్రపంచ దేశాల్లో ఇప్పటికీ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణం ఒక్కటేనని పేర్కొన్నారు. చేతి వృత్తులు, కులవృత్తులను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. మహా కవయిత్రి మొల్ల మన తెలుగు రచయిత కావడం మన అదృష్టమన్నారు.

**రాజ ఆస్థానం అండ లేకుండా రామాయణం రచించిన ధీర వనిత**

మైసూర్ మహరాజా, ఎంపీ యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల నుంచి కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశా రు. తెలుగు కవయిత్రి మొల్ల ఒక ధీరవనిత అని కొనియాడారు. నాటి కాలంలో రాజ ఆస్థానాల అండ లేకుండా ఒక కావ్యం రాయలేరని, కాని మొల్ల ఏ రాజాస్థానం అండ లేకుండా అచ్చ తెలుగులో రామాయణం రచించి ఆ శ్రీరాముడికే అంకితమిచ్చారని ప్రశంసించారు. శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి రెండు రాష్ట్రాల మధ్య మంచి మైత్రి కొనసాగుతుందన్నారు. మైసూర్ ఆస్థానంలో ఎందరో తెలుగు వారు వివిధ పదవులు అలంకరించారు..మోక్షగుండం విశ్వేశ్వరయ్య తెలుగు సంతతి వాడని ఆయన గురించి తెలియని భారతీయుడు ఉండరని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రంలో కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి బిలాపురం వెంకయ్య విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. సభలో ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దే రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసం గించారు. అనంతరం నిర్వాహకులు మంత్రి కొల్లు రవీంద్ర, అతిథులను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో సాహితీప్రియులు పాల్గొన్నారు.



# జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి పెద్ద విపత్తు

**- మంత్రి నాదెండ్ల మనోహర్ ధ్వజం**

అమరావతి(చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతిపెద్ద విపత్తు అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. మంగళగిరిలో శనివారం నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వరదలు, వర్షాలతో భారీగా నష్టం జరిగిందని, లక్షలాది మంది ప్రజలు ముంపు బారిన పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో ఈ విపత్తు నుంచి ప్రజలను గట్టెక్కించారన్నారు. వరదల విషయంలో ప్రభుత్వంపై జగన్‌రెడ్డి విమ ర్శలు సిగ్గుచేటని మండిపడ్డారు. క్షేత్రస్థాయి లో ప్రజలను ఆదుకోక పోగా.. ప్రభుత్వం పై బురద జల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, వారి పాపాల వల్లే నేడు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆరోపిం చారు. మూడు నెలల కూటమి పాలన చూసి జగన్ తట్టుకోలేక పోతున్నారన్నారు. ప్రజలను ఆదుకోవాలన్న మనసు జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. జగన్, కానీ వైసీపీ నాయకులు కానీ ప్రజలకు ఏ విధంగా సేవలు అందించారో చెప్పాల న్నారు. పిఠాపురం వెళ్లి పెద్ద జ్ఞాని లాగా పది పేపర్లు చేతిలో పెట్టుకుని జగన్ హడావుడి చేశారన్నారు. వైసీపీ పాలనలో విపత్తులు వస్తే.. పవన్ కళ్యాణ్ ఏనాడూ రాజకీయ విమర్శలు చేయలేదని గుర్తుచేశారు.



పిఠాపురంలో జగనన్న కాలనీని ఎందుకు పరిశీలించలేదని నిలదీశారు. ఏలేరు గురించి జగన్ ఇప్పుడు మాట్లాడు తున్నారని.. ఐదేళ్లు ఎందుకు పనులు చేయలేదని అడిగారు. వర్షాలు ఎక్కువగా పడినందువల్ల చేయలేదని చెప్పడానికి సిగ్గుండాలన్నారు. జగన్ ఏనాడైనా జేబులో నుంచి లక్ష రూపాయలు తీసి సామాన్యునికి సాయం చేశారా అని ప్రశ్నించారు. సీఎం హెూదాలో ఉండి.. ప్రజలకు కనిపించకుండా పరదాలు కప్పుకుని తిరిగారన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవటం మ్యాన్ మేడ్ డిజాస్టర్ కాదా.. దీనికి గురించి జగన్‌కు మాట్లాడే అర్హత ఉందా అని అన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా, పార్టీ అధ్యక్షునిగా ఉన్న జగన్.. వైసీపీ శ్రేణులతో వరద సహాయక చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.

లీడర్ అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లాగా స్పందించే మనసు ఉండాలన్నారు. కాగితాలు చేతిలో పెట్టుకుని ఊగిపోతే.. షో మెన్ తప్ప.. జగన్ లీడర్ అనిపించుకోలేదన్నారు. ప్రజలకు కష్టం వస్తే నిలబడాల్సిన బాధ్యత మీకు, మీ నాయకులపై లేదా.. 74 యేళ్ల వయసులో చంద్రబాబు ప్రతిరోజూ నాలుగు సార్లు వరదల్లో తిరిగారు. మీరు ఎప్పుడైనా నిజాయతీగా ప్రజల కోసం పని చేశారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా కింద గత ప్రభుత్వం రూపాయి కూడా చెల్లించలేదన్నారు. 2020 ఖరీఫ్ నుంచి రైతులకు పంట బీమా కూడా ఇవ్వలేదని చెప్పారు. వరద బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అర్థం లేని విమర్శలతో వైసీపీ కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్న ఆలోచనే జగన్‌కు లేదన్నారు. ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని చెప్పారు. ప్రభుత్వ సహాయ కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములు కావచ్చు. నాయ కుడు ఎలా ఉండాలో పవన్ కళ్యాణ్‌ను చూసి నేర్చుకోండి. ప్రతి పంచాయతీకి రూ. లక్ష చొప్పున విరాళమిచ్చారు. పేదలకు అందాల్సిన బియ్యం ఎగుమతి చేసే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# తెలియదు, గుర్తులేదు..

- పోలీసు విచారణలో వైసీపీ నేతల సమాధానాలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు
- మంగళగిరి రూరల్ పీఎస్‌లో పాస్‌పోర్టులు అప్పగించిన నేతలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, పార్టీ నాయకుడు దేవినేని అవినాష్, న్యాయవాది గవాస్కర్ శనివారం మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. 48గంటల్లో విచారణ అధికారికి పాస్‌పోర్టులు అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, గవాస్కర్ మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో పాస్‌పోర్టులు అందజేశారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరిని విచారించారు. ఆరోజు ఘటనలో తమకేది గుర్తులేదని వైసీపీ నేతలు చెప్పినట్లు తెలిసింది. అప్పటి సీఎం జగన్‌ను విమర్శించినందుకే కార్యకర్తలు దాడి చేసినట్లు తమకు తెలుసన్నారు. ఆరోజు తాము ఎక్కడా ప్రత్యక్షంగా పాల్గొనలేదని చెప్పినట్లు తెలిసింది. విచారణ అధికారులు ఏ విషయాలు అడిగినా తమకు తెలియదని, గుర్తు లేదని సమాధానాలు చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా మంగళగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.







చైతన్యరథం

# ఏలేరు వరద... జగన్ మేడ్ మిస్టేక్!



అధికార మదంతో 2019-2024 మధ్య ప్రజలను గాలికొదిలేసి పరదాల మాటున నియంత పాలన సాగించిన జగన్‌రెడ్డి..నేడు అధికారం పోయిన తరువాత పరదాలు లేకుం డానే ప్రజల మధ్యకు వస్తూ కొత్త నాటకానికి తెర తీశాడు. నాటకాలకు తెరతీయడంలో ఆయనకు మించిన ఆస్కార్ నటులు కనిపించరు. బుడమేరు వరద ముంపు నుంచి బెజవాడ క్రమంగా తేరుకుని ముంపు నుంచి బయటపడింది. దాని నుంచి తేరుకున్నామన్న క్రమం లోనే ఏలేరు రిజర్వాయరుకు వరద పోటెత్తి ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ప్రాంతాలు ముంపు నకు గురయ్యాయి. ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కూడా ఇచ్చారు. వరద సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్న చంద్రబాబు, అటు ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు, నీలి మీడియా అలవాటుగానే విషప్రచారానికి తెరలేపారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చి వెకిలి నవ్వులతో మరోసారి చంద్రబాబు, ప్రభుత్వంపై విష ప్రచారానికి తెరలేపాడు. చుట్టూ పెయిడ్ అర్టిస్టులతో హడావిడి చేయాలని చూశారు. అధి కారం ఉన్నప్పుడు కనీసం ప్రజల వైపు కన్నెత్తి చూడలేదు.. అధికారం పోయాక జగనేతగా ప్రచారం చేసుకుంటు న్న జగన్‌ను చూసి జనాలు జగనేత కాదు.. జనద్రోహి అంటూ ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు.

### బుడమేరు, ఏలేరు వరద ముంపు పాపం జగన్‌రెడ్డిదే

బుడమేరు, ఏలేరు వరదలు జగన్ మేడ్ డిజాస్టర్లే. చంద్రబాబు 2014-19 హయాం లో బుడమేరు, ఏలేరు ఆధునికీకరణ పనులకు నిధులు కేటాయించారు. కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో ఆ పనులను అటకెక్కించాడు. బుడమేరు పనులను నిలిపివేయించింది గాక దానిని కబ్జా చేసి ప్లాట్లు వేసి వ్యాపారం చేయడమే కాకుండా అందులో ఇసుకను దోచేసి తరలించడం కారణంగా వాగు కుచించుకుపోయి గండ్లు పడటానికి కారణమైంది. సీఎం హోదాలో గొల్లప్రోలు నిండు సభ సాక్షిగా ఏలేరు ఆధునికీకరణ పనులకు నిధులు ఇస్తానని జగన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఒక్క పైసా కూడా ఇవ్వకుండా ప్రజలను, రైతులను మోసం చేసిన ఆయన నేడు వరద ప్రాంతాల్లో షో చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండటాన్ని ప్రజలే ఛీకొడుతున్నారు. ఆ పార్టీ నేతలను తరిమి కొడుతున్నారు.

### ప్రకాశం బ్యారేజీని కూల్చేందుకు కుట్రలు

164 సీట్లతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమిపై అనునిత్యం జగన్‌రెడ్డి అండ్ కో విషం వెళ్లగక్కుతూనే ఉన్నాడు. వరదల సమయంలో బోట్ల సాయంతో ప్రకాశం బ్యారేజీ ని కూల్చివేసి లక్షల మంది ప్రాణాలను బలితీసుకునే ప్రయత్నం చేశారు. అయితే బోట్లు వెళ్లి కౌంటర్ వెయిట్లను ఢీకొని అగిపోయాయి. అదే బ్యారేజీ పిల్లర్‌ను ఢీకొని ఉంటే నష్టం ఊహించని విధంగా ఉండేది. బ్యారేజ్ కొట్టుకుపోయి ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లి భారీ విపత్తు సంభవించి ఉండేది. ఇది అంత ఉన్న ఫలంగా సీఎం కూర్చిలో కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు.

### ప్రభుత్వం అప్రమత్తతతో ప్రాణనష్టం నివారణ

ఏలేరు రిజర్వాయర్‌లోనూ కనీవిని ఎరుగని స్థాయిలో వరద ప్రవాహం వచ్చింది. ప్రభు త్వం అప్రమత్తం చేసి సహాయక చర్యలు ముమ్మరం చేయడంతో ప్రాణనష్టం జరగలేదు. ఏలేరును మరో అన్నమయ్య డ్యామ్ కాకుండా కాపాడారు. 2003లో 42 వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగిపోయాయి. 2020లో జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 వేల క్యూసెక్కుల ప్రవాహానికే కాకినాడ వరకు మునిగి పోయింది. ఇప్పుడు 47 వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వం చాలావరకు సఫలమైందనే చెప్పాలి. గత ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్న తరుణంలో రాష్ట్రంలో అనుకున్న దానికంటే అత్యధిక వర్షపా తం నమోదైంది. కేవలం రెండురోజుల్లోనే 50 సె.మీ వర్షపాతం నమోదు అయింది. కృష్ణా నదికి 15 ఏళ్ల క్రితం 2009లో నమోదైన వరద (సుమారుగా 10-11 లక్షల క్యూసె క్కులు) కంటే ఇప్పుడు అత్యధికంగా 11.42 క్యూసెక్కుల వరద రావటంతో విజయవాడ అతలాకుతలం అయింది.

అయితే పది రోజులు రేయింబవళ్లు చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ పనిచేశారు. రెండు వరదలకు కారణమైన జగన్‌రెడ్డి వరద బాధితులకు సాయమందించకపోగా శవ రాజకీయాలకు తెరలేపడం ఆయన పైశాచికత్వానికి నిదర్శనం.

### అన్నమయ్య డ్యామ్ బాధితులకు చేసింది శూన్యం

జగన్‌రెడ్డి హయాంలో ఆయన సొంత జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయా యి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. నాడు బాధితులకు చేసింది ఏంటో అందరికీ తెలిసిందే. వారికి ఎటువంటి సాయం చేయలేదు. సొంత జిల్లాలోనే ప్రజలను పట్టించుకోని జగన్‌రెడ్డి నేడు కొత్త నాటకాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు జనం ముందుకు వచ్చి తన దైన శైలిలో హావభావాలు ప్రదర్శిస్తున్నాడు. నాడు మృతుల కుటుంబాలకు రూపాయి విదల్చ కపోగా వరదలతో నిరాశ్రయులైన బాధితులకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి చేయలేదు.

### ఏలేరు ఆధునికీకరణ చేపట్టలేదని జగనే ఒప్పేసుకున్నారు

మా ప్రభుత్వ హయాంలో ఏలేరు అధునికీకరణ పనులు చేపట్టలేదు.. అంటూ పిఠాపు రం పర్యటనలో స్వయంగా జగనే ఒప్పుకున్నారు. ఆధునికీకరణ చేపడితే క్రాప్ హాలిడే ఇవ్వాలంటూ కారణం చెప్పుకోవటం కొసమెరుపు. జగన్ హయాంలో వర్షాలతో రిజర్వాయ ర్లు నిండుగా ఉండటం వల్ల ఐదేళ్లా పనులు చేయలేకపోయారట మరి.. అయితే వరదలకు ప్రభుత్వమే కారణమంటూ జగన్‌రెడ్డి పదేపదే కూటమి ప్రభుత్వం, చంద్రబాబుపై పిచ్చి ఆరోపణలు చేయడం, బురద జల్లడం ఆయన అసమర్థతకు నిదర్శనం.

### ఇరిగేషన్, వ్యవసాయ రంగాలపై నిర్లక్ష్యం

జగన్‌రెడ్డి పాలనలో కీలక శాఖలైన ఇరిగేషన్, వ్యవసాయాన్ని మూతేశారు. 2014-19 మధ్య టీడీపీ రాష్ట్ర విభజన కారణంగా ఆర్థిక కష్టాలున్నప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.63 కోట్లు కేటాయించారు. 2019-2024 మధ్య అదేస్థాయిలో పనులు జరగాలంటే పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం రూ.80 కోట్లు ఖర్చు చేయాలి. కానీ, వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.20 కోట్లు మాత్రమే. వైసీపీ హయాంలో ఇరిగేషన్ మంత్రి రికార్డింగ్ డాన్సులు, స్టెప్పులకు పరిమితమయ్యారు.

### రాష్ట్రంలో ఏమి జరిగినా చంద్రబాబే టార్గెట్

ఏలేరు రిజర్వాయర్‌పై నిరంతరం పర్యవేక్షణ జరిపి నష్ట నివారణ చేసిన ఇంజనీరింగ్ అధికారులను అభినందించాల్సింది పోయి విమర్శించడం జగన్ సైకోతత్వానికి నిదర్శనం. దుర్మార్గాలు అన్నీ ఆయనే చేయించి చంద్రబాబు, ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూ రంగా ఉంది. విజయవాడలో చూసినా...ఏలేరులో చూసిన బాధితులకు సాయం చేయడం కాకుండా ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారంటే ఎటువంటి విష ప్రచారా లకు తెరలేపుతున్నారో అర్థమవుతోంది.

### పరామర్శలోనూ ప్రచార అర్భాటం

ఏలేరు వరద బాధితులను పర్యామర్శించేందుకు వెళ్లిన జగన్ రెడ్డి ప్రచార అర్భాటాలకు తెరలేపారు. వైసీపీ నాయకుల నినాదాలు.. పూల జల్లులు.. టపాసులు కాల్చుకుంటూ వాహనం పైనుంచే వింత నవ్వులతో అభివాదం చేస్తూ రోడ్డు షో సాగించిన తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. అగిన హోటల్లా సెల్ఫీలు, పిల్లలకు ముద్దులు, పెద్దలకు అశీర్వా దాలతో పరామర్శ కార్యక్రమం ఎన్నికల ప్రచారంలా నిర్వహించడాన్ని చూసి జనమే ఛీకొడుతున్నారు. జగన్‌రెడ్డి వింత ప్రవర్తన చూసి అశ్చరపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రహదారి పక్కనే ఉన్న రైతుల ఆవేదనను జగన్ వాహనం పైనుంచే వినడంతో వారు కూడా ఆగ్రహించాల్సిన పరిస్థితి. వరద వచ్చిన 10 రోజుల తరువాత వచ్చిన ఆయన నష్టం తీవ్రంగా ఉన్న ప్రాంతాలను వదిలేసి అనుకూల గ్రామాల్లో పర్యటించారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజలను పరామర్శించి జరిగిన నష్టం గురించి తెలుసు కోవాల్సింది పోయి తన ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను వివరించడం చూసి తిట్టిపోస్తున్నారు. ఏదేమైనా అటు విజయవాడ వరదలు, ఇటు ఏలేరు వరదలు జగన్‌రెడ్డి మేడ్ మేస్టేక్స్ అన్న నిజం ఒప్పుకోకతప్పదు.

### జగన్‌రెడ్డి వింత ప్రవర్తన... మానసిక రోగి

ఈ ప్రచార ఆర్భాటంలో బెంగళూరు నుంచి వచ్చిన జగన్‌రెడ్డికి శవాలు కనిపించలేదనే నిరాశ అయన మొహంలో స్పష్టంగా కనిపించింది. జగన్ ప్రవర్తన చూస్తే మానసిక రోగిలా కనిపించారు. లండన్ మందులు అయిపోవటం వల్లే పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయనకు పిచ్చిపట్టిందని, మానసిక రోగానికి వైద్యం చేయించు కోవాలని సూచిస్తున్నారు.

- సాయికల్యాణ్, అనలిస్ట్

# ప్రతిష్ఠాత్మకంగా పైడితల్లి అమ్మవారు, విజయనగరం ఉత్సవాలు

- ఆరు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం

విజయనగరం(చైతన్యరథం): పైడితల్లి అమ్మవారి పండగ, విజయనగరం ఉత్సవాల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమన్వయ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే విజయనగరం ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి పండుగ ప్రజలు, భక్తులలో ఒక మధుర స్మృతిగా నిలిచిపోయేలా విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచే యాలని సూచించారు. సుమారు రూ.2 కోట్లు పండుగ నిమిత్తం ఖర్చు చేస్తామని తెలిపారు. పండుగకు సుమారు ఆరు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఉత్సవాలు, పండుగ నిర్వహణకు అన్ని శాఖలు తాము నిర్వహించాల్సిన పనులను ఒక ప్రణాళిక రూపొందించుకుని పనిచేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శానిటేషన్, తాగునీరు, విద్యుత్, భద్రత, వైద్యం, రవాణా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.



పట్టణంలో 11 ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని, కమిటీలను ఏర్పాటు చేసి ఒక్కొక్క అధికారి ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని వివరించారు. పండుగ నిర్వహణపై మరో రెండు సమావేశాలు నిర్వహించి అధి కారులకు దిశా నిర్దేశనం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ విజయ నగరం ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి పండుగ, సిరిమాను ఉత్సవాల్లో ప్రజలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సుమారు రెండు వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఇతర శాఖల సమన్వయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు, నగర మేయర్ విజయలక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అతిసార ప్రబలిన ప్రాంతాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన

- లేనిది ఉన్నట్టుగా రాయొద్దని మీడియాకు విజ్ఞప్తి
- 11 కేసులు యాక్టివ్‌లో ఉన్నాయని అఖిలప్రియ వెల్లడి
- మూడురోజులు చికెన్ షాపులు బంద్‌కు నిర్ణయం
- వైద్యశిబిరాలు, శానిటైజేషన్ నిర్వహించాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు పరిహారం అందిస్తామని హామీ



ఆళ్లగడ్డ(చైతన్యరథం):పట్టణంలో అతిసార ప్రబలిన ప్రాంతాల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా శనివారం పర్యటించారు. వందల సంఖ్యలో అతిసార కేసులు నమోదు అయ్యాయని, ముగ్గురు మరణించారని సాక్షి, టీవీ9 చానళ్ల కథనాలు ప్రసారం చేశాయి. ఆసుపత్రిలో సరైన వసతులు లేవని, బెడ్లు లేవని కథనాలు రావడంతో స్పందించి వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ యూపీహెచ్‌లో ఎక్కువ మంది బాధపడుతున్నారని అదనంగా బెడ్స్ తెప్పించినట్టు చెప్పారు. మీడియా మిత్రులు ఉన్నది ఉన్నట్టుగా రాయాలని సూచించారు. ఏదో సాక్షిలో వచ్చిందని మీరందరూ కూడా లేని వాటిని ఉన్నట్టుగా రాస్తే ప్రజలు భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో కేవలం 11 కేసులు మాత్రమే యాక్టివ్‌లో ఉన్నాయని మిగిలిన వారందరూ డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. చనిపోయిన ముగ్గురిలో కూడా హుస్సేన్ బాషా(75) గుండె నొప్పితో చనిపోయారని తెలిపారు. చంద్రమోహన్(45) నిమజ్జనం రోజు ఆల్కహాల్ తీసుకుని లైట్‌గా మోషన్స్ రావ దం, అందులోనూ టీబీ పేషెంట్ కావడంతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రిలో చేరితే వైద్యం అందిస్తామని చెప్పినా తనకు ఎటువంటి సమస్యా లేదని చెప్పాడని ఆయన భార్యే చెప్పిందని తెలిపారు. మరో మృతురాలు ఇమాంబీ(70) కిడ్నీ రోగి కాగా షుగర్, బీపీ కూడా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న 11 కేసులలో కూడా 90 ఏళ్లకు పైబడిన వృద్ధురాలు ఉన్నారని..ఆమెకు ఏదైనా అయితే అతిసారతో చనిపోయిందని ప్రచారం చేస్తారని... వయసు అయినా చూసుకోవాలి కదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కరపత్రాలు కొట్టించి అతిసారపై జాగ్రత్తల వివరాలు తెలియజేస్తూ ఆళ్లగడ్డ పట్టణంలో ప్రతి ఇంటికి పంచాలని సూచించారు. ప్రతిఒక్కరూ వేడి నీళ్లనే తాగాలని, శుభ్రమైన కూరగాయలను తినాలని సూచించారు.బయటి వస్తువులు తినరాదని... ఇంట్లోనే చేసుకుని తినాలని ఆళ్లగడ్డ ప్రజలకు సూచించారు.

### చికెన్ షాపులు బంద్.. వైద్యశిబిరాలు నిర్వహించాలి

ఆళ్లగడ్డ పట్టణంలో ప్రతి ఏరియాలో శానిటేషన్ చేయించామని చెప్పారు. మూడురోజుల పాటు చికెన్ షాపులు బంద్ చేయించామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కువ కేసులు నమోదైన ఏరియాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. అతిసార వ్యాధిగ్రస్తులను ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని సూచించారు.

అతిసారపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తూ ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి కేసులు నమోదైన ఏరియాలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అభ్యుదయ కాలనీలో మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి అండగా ఉండి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారాన్ని అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదని అధికారులంతా మీ కోసమే పని చేస్తున్నారని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంప్రదించాలని భరోసా ఇచ్చారు.

---

## కేంద్రం ఉదార సాయమే...

# ఆంధ్రప్రదేశ్‌కు సంజీవిని

ఊహించని విలయం ఆంధ్రప్రదేశ్‌కి అపార నష్టాన్ని, కష్టాన్ని మిగిల్చింది. ఈ పరిస్థితుల్లో.. కేంద్ర ప్రభుత్వ సత్వర ఉదార సాయమే దెబ్బతిన్న ఏపీకి సంజీవిని. ఇది కనివిని ఎరుగని అసాధారణ విపత్తు. రికార్డుస్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం మానవీయ కోణంలో ఆలోచించి ఉదారంగా సాయం చేయాలి. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం సంభవించింది. నీట మునిగిన పంటను చూసి రైతులు కన్నీట మునిగారు. కనిపించని బాధతో ప్రజలు క్షోభ అనుభవించారు. ప్రజల కష్టాలు పెద్ద మనసుతో అర్థం చేసుకుని.. ప్రజలు తిరిగి నిలబడేలా కేంద్రం సాయమందించాలి. రెండు రోజుల్లో 50 సెంటీమీటర్ల వర్షం పడటం ఊహించనిది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పది రోజులుపాటు వరద బాధితులను ఆదుకొనేందుకు రేయింబవళ్లు యుద్ధం చేశారు. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చడం దగ్గర నుండి, బాధితులకు సహాయక చర్యలు చేపట్టడం వరకు ప్రభుత్వం సర్వశక్తులొడ్డి చేసింది. రోడ్లు, ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. సర్వంకోల్పోయి కష్టాల్లోవున్న వరద బాధితులకు, రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకొనే పరిస్థితి లేదు. అది జరగాలంటే.. దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించి బాధితుల బతుకులకు కేంద్రం బాసటగా నిలవాలి. నిబంధనలతో ముడిపెట్టకుండా నిధులు సమకూర్చాలి. వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. వరదల విధ్వంస తీవ్రత మాటలకందనిది. నీటమునిగిన ఇళ్లూ పొలాలను తలచుకుంటేనే బాధితుల గుండెలవిసి పోతున్నాయి. ఏకధారగా కురిసిన వానలకు మహోగ్ర రూపం దాల్చిన బుడమేరు విజయవాడపై పడి శోకాగ్నిని రగిల్చింది. బుడమేరు వరద ప్రభావం ప్రధానంగా విజయవాడ నగరంపైనే చూపింది. పది రోజులపాటు ముంపు నీటిలోనే చాలా కాలనీలు తేలియాడాయి. ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. వారి ఇళ్లు, భవనాలు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతినడంతో పాటు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చింది. రెక్కాడితేగానీ డొక్కాడని పేదలు, చిన్నాచితకా ఉద్యోగ, వ్యాపారాలతో బతుకుబండిని నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులు దారుణంగా దెబ్బతిన్నారు. ఇళ్లలో సామాగ్రి నాశనమైంది. దుస్తులనుంచి గృహోపకరణాలు వరకు నీట మునిగాయి. వంట సామాన్లు, గ్యాస్‌స్టౌవ్‌లు, పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు అన్నీ వరదపాలయ్యాయి. ద్విచక్ర వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి.

వరదలతో చిన్న పరిశ్రమలు చికితిపోయాయి. యంత్రాలు నీట మునిగాయి. ముంపు ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలపై చాలామంది ఆధారపడి జీవిస్తున్నారు. దీనివల్ల యజమానులకు ఆర్థికంగా నష్టంరాగా, కూలీల జీవనోపాధికి గండి పడింది. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు నడుపుకునే వారికీ నష్టం వాటిల్లింది. వారి దుకాణాలను వరద నీరు ముంచెత్తడంతో ఎంతో విలువైన సరుకులు నీట మునిగాయి. ఏపీలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తికి కేంద్రం వేగంగానే స్పందించింది. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం జనం కడగండ్లను పరిశీలించింది. మళ్లీ రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టాలను అంచనావేసి వెళ్లింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, పార్టీలు, వ్యక్తులు, మానవతావాదులు వరద ప్రాంత ప్రజలకు సహాయ చర్యలు చేపడుతున్నారు. ప్రజలు, వేలకోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈ స్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు, నివేదికల పేరిట ఆలస్యం చెయ్యకుండా సత్వరం ఆర్థిక సాయం అందించి వరద బాధితులకు బాసటగా నిలవాలి.

రోడ్లు, మౌలిక సదుపాయాలూ దెబ్బతిన్నాయి. పంటల నష్టం లెక్కలకు అందనిదే. తక్షణ పరిస్థితిని అంచనా వేసి కేంద్రం చర్యలు తీసుకోవాల్సి ఉంది. దెబ్బతిన్న మౌలిక వసతులు, బాధితుల్లో చిట్టచివరి వ్యక్తికీ సాయమందేలా చూడడం, జన జీవనం, ఉపాధి తిరిగి మామూలు పరిస్థితికి వచ్చేలా తోడ్పాటు అందించాలి. వీటన్నిటికీ కేంద్రం సత్వర్వ సాయం అందించాల్సి వుంది. విపత్తు తీవ్రత దృష్ట్యా జాతీయ విపత్తుగా ప్రకటించాలి. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తు ఇదే. వరద సహాయం అందించడంపై కేంద్రం ఉదారంగా వ్యవహరించాలి. కేంద్ర మంత్రులు, బృందాలు పర్యటించి వెళ్లినా, ఇప్పటివరకు తక్షణ సాయం ప్రకటించలేదు. తక్షణ సహాయంతో పాటు వరద ముంపు నుండి శాశ్వత నివారణ చర్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ప్రకృతి ఉత్పాతానికి బలైన రాష్ట్రానికి తోడుగా నిలిచి కేంద్రం మానవీయంగా వ్యవహరించాలి.

కష్టాల్లో వున్న రైతులందరికీ అండగా నిలుస్తామని, అవసరమైతే నిబంధనలు సడలించి అయినా అదనపు సాయం అందిస్తామని సీయం చంద్రబాబు ప్రకటించడం రైతులకు గుండెధైర్యాన్నిచ్చే మాట. కేంద్రం మెరుగైన ఆర్థిక సాయమందిస్తే రోదిస్తున్న రైతు కుటుంబాలు తిరిగి నిలబడగలవు. ప్రతి ఏటా వ్యవసాయ రంగంపై పకృతి పగ తీర్చుకొంటూ రైతులోకాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. రైతుకు అతిపెద్ద నష్టం విపత్తుల వల్లనే. విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసేందుకు సరైన విధానాన్ని అనుసరించడంలేదు. విపత్తుల నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చే కేంద్ర బృందాలు వేస్తున్న అంచనాలు, రైతులకు అందుతున్న పరిహారం అరకొరే. విపత్తుల కారణంగా రైతులు 50 శాతం మేరకు పంటలు నష్టపోతున్నట్లు సమాచారం. రైతుపెట్టిన పెట్టుబడిలో 10 శాతం కూడా నష్టం అందని పరిస్థితి. పంటల భీమా పథకం రైతు ప్రయోజనాలు కన్నా బీమా కంపెనీలకే ఎక్కువ ప్రయోజనకరంగా మారింది. తరచూ తుఫానులకు గురవుతున్న రైతులను ఆదుకొనే విధానాలను అన్వేషించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకబిగిన కురిసిన వర్షాలు, అన్నదాతల ఆశల పంటను సర్వనాశనం చేసింది. ప్రభుత్వాధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారమే రాష్ట్రంలో ఏపీలో దాదాపు ఐదు లక్షల ఎకరాలలో పైర్లు పాడైనట్టు సమాచారం. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంటనష్టాలను పక్కాగా నమోదు చేస్తే తప్ప రైతాంగాన్ని కన్నీట ముంచిన విపత్తు తీవ్రత ఎంతటిదో పూర్తిగా వెలుగులోకి రాదు. ఈ మధ్యనే నాట్లు వేసిన వరి పొలాల్లో కొన్ని ఐదడుగులమేర నీళ్లు నిలిచిపోగా, పూత కాత దశలోని పత్తి, ఇతర పంటలు నీళ్లలో కుళ్లుతున్నాయి. మిర్చి, మొక్కజొన్న, కందులు, పెసలతోపాటు ఉద్యానవన పంటలూ ప్రకృతి ప్రకోపానికి గురయ్యాయి. పెట్టుబడులను కోల్పోయిన రైతులకు ఉదారంగా సాయం చెయ్యడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. భారీ వర్షాలు, వరదలు కారణంగా నష్టపోయిన ప్రాంతాల రైతాంగం కేంద్రం సాయం కోసం ఎదురుచూస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి వెళ్లారు. కేంద్ర మంత్రి వచ్చారు చూశారు వెళ్లారు తప్ప కేంద్రం నుంచి ఎలాంటి ప్రకటన లేదు. అనేకచోట్ల రైతులు అనేక పంటలను పూర్తిగా నష్టపోయినట్లు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నష్టం అంచనాగా రు.6,880 కోట్లని కేంద్రానికి నివేదించి సాయాన్ని కోరింది. అరకొర నిధులు విడుదల చేసి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలి. నిబంధనలతో ముడిపెట్టకుండా నిధుల సత్వరం విడుదల చేస్తే ప్రకృతి వైపరీత్యాలకు తల్లడిల్లుతున్న రాష్ట్రాలు త్వరితగతిన కోలుకోగలవు. ఉదార కేంద్ర సాయమే ఆంధ్రప్రదేశ్ సంజీవిని అవుతుంది. ఏపీ తొందరగా తేరుకోడానికి కేంద్రం అలాంటి సంజీవిని అందిస్తుందని ఆశిద్దాం.

- నీరుకొండ ప్రసాద్

# స్వచ్ఛంద సేవా సంస్థలు బాధితులకు చేయూతనివ్వడం అభినందనీయం

◆ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రశంస

◆2వ డివిజన్‌లో వరద బాధితులకు కిట్ల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకోడానికి ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు తోడుగా దాతలు కూడా స్పందించి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్ పార్టీ కార్యాలయం దగ్గర వరద ముంపు బాధితులకు బెరాకా మినిస్ట్రీస్ మచిలీపట్నం వారు అందించిన నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని బాధితులకు 500 కిట్లను అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... కృష్ణానది, బుడమేరుకు వరదల వల్ల అనేక మంది నిరాశ్రయులు అయ్యారని చెప్పారు. గత పది రోజులుగా వరద బాధితులు అన్ని కోల్పోయి చాలా బాధల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, గోధుమపిండితో



పాటుగా 11 రకాల నిత్యావసరాల కిట్లను బాధితులకు దాతలు అందచేస్తున్నారని తెలిపారు. అనేక మంది లోతట్టు ప్రాంతంలోని వారికి 2 వేల రూపాయాల విలువ చేసే కిట్ ను దాతలు అందచేయడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, వరద బాధితులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టరేట్లోనే ఉండి సహాయ కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ ఛైర్మన్ కిరణ్పాల్ మాట్లాడుతూ... వరదల కారణంగా ఇబ్బందులు పడిన వారిని ఆదుకోడానికి ఈ కిట్లను అందచేస్తున్నామని చెప్పారు. సహాయ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ను సంప్రదించిన సమయంలో ఈ డివిజన్లో బాధితులు ఎక్కువగా ఉన్నారని అక్కడ అందించాల్సిందిగా సూచించారని చెప్పారు. అందువల్ల ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేతుల మీదుగానే బాధితులకు కిట్లను అందచేస్తున్నామని చెప్పారు. ఎన్నడూ చూడని వరదలు వచ్చినా విజయవాడ నగరం ఇప్పుడు మళ్ళీ ఇలా అతితక్కువ కాలంలో సాధారణ జీవనంలోకి వచ్చిందంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, ముత్తాల కృష్ణ, తిరుమాని వెంకటేశ్వరరావు, అనుమోలు పూర్ణచంద్రరావు, వెల్లంకి సుధాకర్, డానియేలు, ఎలిశల సురేష్బాబు, బట్టు శ్యామ్, నాళం నరేంద్రరావు, అజీజ్, పలివేటి వంశీ, వేమినేని రవికుమార్, నాగుల్ మీరా, కోళ్ళ తారక్ విఠల్, పర్వతనేని రత్నశ్రీ తదితరులు ఉన్నారు.

# విపిఆర్ కన్‌వెన్షన్‌లో జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

◆ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

◆900 మందికి ఆఫర్ లెటర్స్

◆750 మంది పేర్లు పరిశీలనలో వున్నాయి

◆ప్రతి మూడు నెలకోసారి జాబ్‌మేళా

◆ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): జాబ్ మేళాలో 900 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కడం చాలా సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ కన్ వెన్షన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్న యువతీ,యువకులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ఎంపీ విపిఆర్ సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఈ జాబ్ మేళా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ అన్నారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహేంద్ర కంపెనీ 350 మందిని రిక్రూట్ చేసుకోగా... శ్రీసిటీలోని హీరో మోటార్స్‌కు 326 మంది ఎంపికయ్యారని తెలిపారు. షార్ట్ లిస్ట్ లో వున్న మరో 750 మందికి రెండు మూడు రోజులలో ఆఫర్ లెటర్స్ రానున్నాయన్నారు. ఎంపిక కాని యువతీ యువకులు నిరుత్సాహ పడవద్దని కోవూరు యువత కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా సేవలందించిన కోవూరు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు మరియు జాబ్ మేళా కు హాజరైన వివిధ విభాగాలకు చెందిన 38 కంపెనీల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణ చైతన్య, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, అనీష్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేసిన వరుపుల సత్యప్రభ రాజా

ఏలేశ్వరం మండలం, సిరిపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్యశాఖ, విద్యా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమం"లో పాల్గొని మండలంలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు మందులు అందించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నపై ఆరోపణలు తగవు

◆ టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి ఖండన



విజయవాడ (చైతన్యరథం): దుర్గ గుడి పార్కింగ్ వ్యవహారంలోనూ, షాపుల లీజుల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నాలుగు కోట్ల రూపాయల మేర లబ్ధి పొందారని వైసీపీ నాయకులు పోతిన మహేష్ ఆరోపణలు చేయడం సరికాదని తెలుగుదేశం కార్పొరేటర్ ఉమ్మడి చంటి తీవ్రంగా ఖండించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బుద్దా వెంకన్నపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహేష్‌ను హెచ్చరించారు. గతంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావును అవినీతిపరుడని విమర్శించిన పోతిన మహేష్ నేడు వెల్లంపల్లి వెంటే తిరుగుతున్నాడని విమర్శించారు. నాటి మాజీ మంత్రి వెల్లంపల్లి అక్రమంగా దుర్గ గుడిలో 60 మందిని తీయించి వారి పొట్ట కొట్టారని అన్నారు. తెలుగుదేశం నాయకులు కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజు మాట్లాడుతూ ప్రజల మనిషి అయిన బుద్దా వెంకన్న పై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించేది లేదని పోతిన మహేష్ ను హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు దుర్గగుడి షాపుల లీజు దారులు మాట్లాడుతూ తమకు గత వైసిపి ప్రభుత్వం ఘోరమైన అన్యాయం చేసిందని విమర్శించారు. 54 వేల రూపాయలు ఉండే షాపుల అద్దెలను ఒక్కసారిగా లక్ష ఆరువేల రూపాయలు వరకు పెంచేశారని ధ్వజమెత్తారు. తమకు బుద్ధ వెంకన్న దేవుడు లాంటి వాడని, తమ సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సమావేశంలో పలువురు తెలుగుదేశం నాయకులు, షాపుల లీజు దారులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం సీఎం సహాయనిధికి విరాళం

◆రూ. 50 వేల చెక్కును అందజేసిన వనమా కోటేశ్వరరావు

మంగళగిరి (చైతన్యరథం): విజయవాడ వరద బాధితుల సహాయార్థం, ముఖ్యమంత్రి సహాయ నిధికి తాడేపల్లి మండలం నూలకపేటకు చెందిన వనమా కోటేశ్వరరావు విరాళం అందించారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్యకు రూ.50 వేల విరాళాన్ని చెక్కురూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధికి చెక్కును అందజేసిన వనమా కోటేశ్వరావును నందం అబద్దయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు పాల్గొన్నారు.



# వైసీపీ నాయకుల కుట్ర రాజకీయం

◆మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్



విజయవాడ (చైతన్యరథం): 'వైసీపీది జాతి ద్రోహం.. ఆ పార్టీ మనసు నిండా విద్వేషం. అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ చేసిన తప్పుడు పనులకు ఇప్పుడు లక్షల మంది నాశనమయ్యారు. ప్రతిపక్షంలోకి వచ్చాక కుట్రలు మానలేదు' అని ఎం.ధారు నాయక్ మండిపడ్డారు. లక్షల ఎకరాలకు నీరందించే ప్రకాశం బ్యారేజీని కూడా దెబ్బ తీయాలని చూశారని ధ్వజమెత్తారు. 'ఐదేళ్లు పాలించిన వైసీపీ ప్రభుత్వం బుడమేరుకు పడిన గండ్లను పట్టించుకోకుండా వదిలేసింది. ఆ పార్టీ నేతలు బుడమేరు ప్రవాహ మార్గాన్ని ఆక్రమించుకున్నారు. ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. ఆ పాపం వల్లే ఇప్పుడు విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. 7లక్షల మంది తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. లక్షల కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నాయి. దుర్మార్గ పాలన వల్ల లక్షల మంది ఎన్ని కష్టాలు పడాల్సి వచ్చింది. ఇంత నష్టం చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల మనసుల్లో మార్పు రాలేదు. కృష్ణా నదికి కనీవినీ ఎరుగని వరద వస్తే.. ఆ సమయంలో పెద్ద పెద్ద ఇనుప బోట్లను నదిలోకి నిర్లక్ష్యంగా వదిలేశారు. అవి వచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టాయి. 17 టన్నుల బరువు ఉండే కౌంటర్ వెయిట్లు విరిగిపోయాయి. ఆ బోట్లు బ్యారేజీ ఖానాలను ఢీకొడితే మొత్తం ప్రాజెక్టుకే ప్రమాదం వాటిల్లేది. ఇదంతా బయటకు రావడంతో ఆ బోట్లతో తమకు సంబంధం లేదని దబాయిస్తున్నారు. మీకు సంబంధం లేకపోతే వాటికి మీ పార్టీ రంగులు ఎలా వచ్చాయి? అధికారంలో ఉన్నప్పుడు వాటితో దొంగ ఇసుక వ్యాపారం చేశారు. ఇప్పుడు బ్యారేజీని నాశనం చేయడానికి వాడారు. ఈ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి సొంత టీవీ, పేపర్‌తో విషప్రచారం చేస్తున్నారు. ఎదురుదాడి చేస్తున్నారు. ఈ తప్పుడు పనులు చేసిన వారిని వదిలిపెట్టేది లేదు. నేరగాళ్లు రాజకీయ ముసుగు వేసుకొస్తే వదిలిపెట్టం' అని వైసీపీ నేతలను హెచ్చరించారు. వరదలపై చేసిన యుద్ధంలో గెలిచాం. కానీ వరదలు మిగిల్చిన నష్టం వెంటాడుతోంది. చివరి వ్యక్తి వరకు సాయం అందించేందుకు తీవ్రంగా ప్రయత్నించాం. ప్రతి కుటుంబానికీ నష్టం వాటిల్లింది. వారిని ఎంతో కొంత ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నాం.

# మూడు నెలల్లో 400 కొత్త బస్సులు కొన్న ఘనత కూటమి ప్రభుత్వానిది

◆భవిష్యత్తులో వినుకొండలో అతిపెద్ద మోడ్రన్ బస్టాండ్ నిర్మాణం

◆రెండు కొత్త బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆర్టీసీకి 400 కొత్తబస్సులు కొన్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని తెలుగుదేశంపార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. కొత్తబస్సులతో పాటు బస్టాండ్‌ల ఆధునీకరణపై కూడా దృష్టి పెట్టి ప్రజారవాణకు కొత్తరూపు కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యంగా రాయలసీమకు ముఖద్వారంగా ఉన్న వినుకొండ ఆర్టీసీ డిపోను అన్ని హంగులతో అధునికంగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో రెండు కొత్త బస్సులను శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వినుకొండ-హైదరాబాద్ సూపర్ లగ్జరీ, వినుకొండ-విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీలో నూతన శకం ప్రారంభమైందని అందుకు తగినట్లే ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే వందలాది ఆధునాతన సౌకర్యాలున్న బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టడం మార్పుకి నిదర్శనమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిత్యం ప్రయాణించే 40 లక్షలమందికి డొక్కు బస్సులు తిప్పి ప్రయాణికుల ముప్పు తిప్పలు పెట్టారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ హయాంలో రద్దు చేసిన పల్లెవెలుగు సర్వీసుల పునరుద్ధరణతో పాటు కొత్తసర్వీసులతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సీతారాంపురం తండాకు బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. పేదలకు ఎక్కడ బస్సు సర్వీసు అవసరమైతే అక్కడ ఆర్టీసీ సేవలను మెరుగ్గా అందిస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థను లాభాలబాట పట్టించాలని సూచించారు. నూతన బస్సులతో వినుకొండ డిపో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఇంకా మార్పులు వస్తాయని, ప్రయాణికులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు ఉండే విధంగా మోడరన్ బస్టాండ్ నిర్మాణాన్ని చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే ఆ విషయమై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన కూడా సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, కచ్చితంగా బస్టాండ్ నిర్మాణం చేపడదామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో భవిష్యత్తులో కొత్త బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే ఇంద్ర బస్సు సర్వీసులను కూడా తీసుకొస్తామని, చెన్నైకు కూడా సర్వీసును ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ అయుబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష, చికెన్ బాబు, గోల్డ్ కరిముల్లా, బోడెపుడి రామారావు, పలు ఆర్టీసీ యూనియన్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో తప్పిదాల వల్లే పిఠాపురంలో వరదలు

◆మాజీ ఎమ్మెల్యే వర్మ విమర్శ

◆వేలాది ఎకరాల్లో కుళ్లిపోయిన వరి చేలు



పిఠాపురం, చైతన్యరథం: పిఠాపురంలో వరదలు పోటెత్తడానికి ముమ్మాటికీ జగన్‌రెడ్డి పాలనలో చేసిన తప్పులే కారణమని మాజీ ఎమ్మెల్యే వర్మ విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వర్మ రాపర్తి వద్దనున్న గొర్రిఖండి కాలువను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ఏలేరు ఆధునీకరణలో భాగంగా గతంలో జములపల్లి నుండి రాపర్తి వరకు ఈ కాలువ తవ్వారన్నారు. ఈ కాలువ కింద వేలాది ఎకరాల్లో వరదలకు వరి చేలు మునిగి కుళ్ళిపోయాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఏలేరు ఫేస్ 2 సుద్దగడ్డ కొండకాలువ ఆధునీకరణ పనులను ప్రారంభిస్తే జగన్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. శుక్రవారం జగన్ రెడ్డితో తిరిగిన మాజీ ఎంపీ వంగా గీత దీనిపై రైతాంగానికి సమాధానం చెప్పాలన్నారు. రమణక్కపేట ఏరియాలోనే తాము 168 కోట్లతో ఏలేరు ఫేస్ 2 సుద్దగడ్డ కొండకాలువ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తే రద్దు చేసింది మాజీ ఎమ్మెల్యే దొరబాబు, మీరు కాదా అని ప్రశ్నించారు. అప్పుడు రద్దు చేయడంతోనే గొల్లప్రోలు కాపు నేస్తం సభలో జగన్‌రెడ్డిని మీరు అడిగింది వాస్తవం కాదా? అని నిలదీశారు. స్థలాలు కొనుగోలు పేరుతో కోట్లాది రూపాయలు మీ హయాంలో దోచుకున్నది నిజం కాదా అని నిలదీశారు. రైతాంగానికి ఏమి చేయకుండా సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పురుషోత్తపట్నం ఆపివేయడం వలన రైతులు నష్టపోయారని అన్నారు. పిఠాపురంలో ఏలేరు వరదలకు ముఖ్య కారకులు జగన్‌రెడ్డేనని అన్నారు. నా సీటు త్యాగం చేసినప్పుడు పిఠాపురం రైతాంగం కోసం పురుషోత్తపట్నం, ఏలేరు ఆధునీకరణ ఫేస్ 2 (సుద్దగడ్డ కొండకాలువ) పునఃప్రారంభించాలని బాబుని కోరానన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం రాగానే పురుషోత్తపట్నం ప్రారంభించి గోదావరి జలాలు నుండి నీరును విడుదల చేయడంతో పిఠాపురంలో నీరు పరవళ్ళు తొక్కిందని, త్వరలో ఆధునీకరణ ఫేస్ 2 పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నా గోపి, బెజవాడ సురేష్, బర్ల చిన్న అప్పన్న, పిల్లా సురేష్, గట్టి శ్రీను, మాదబత్తుల బాబురావు, నూలు సుబ్రహ్మణ్యం, నెక్కల సత్యనారాయణ, ఎలుబండి బాబులు, మలిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఆదుకుంటున్న ప్రభుత్వం

◆మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

◆మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందజేత



మైలవరం (చైతన్యరథం): వరద ముంపు బారిన పడి మృతి చెందిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుంటుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జి.కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామానికి చెందిన నన్నేబోయిన వెంకటేశ్వరరావు (42) అదే గ్రామంలో వాగులో వరదముంపునకు గురై గోడ నానిపోవడంతో ఆయన మీద పడి అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించారు. శనివారం నాడు గంగినేని గ్రామంలో మృతుని నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఈ సాయాన్ని చెక్కు రూపంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీయే మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

◆పెద్దఎత్తున పాల్గొన్న నిరుద్యోగ యువత



ఏలూరు: (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరో ముందడు వేసి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం జాబ్ మేళాను నిర్వహించారు. శనివారం ఏలూరులో గిరిజన భవన్‌లో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు 1226 మంది హాజరుకాగా 566 మంది ఎంపిక కావడంతో వారికి పుట్టా మహేష్ నియామకపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ... క్యాంపు కార్యాలయంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకుల కోసం వారి నైపుణ్యాన్ని బట్టి 11 కంపెనీలు వచ్చాయని, నైపుణ్యం లేని వారికి తగిన శిక్షణ ఇప్పిస్తామన్నారు. స్కిల్స్ నేర్చుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్న ఆక్స్... రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రెజ్యూమ్‌లు పంపించనంత మాత్రాన ఉద్యోగాలు రావని, సంబంధిత విభాగంలో నైపుణ్యత పెంచుకోవాలన్నారు. వచ్చే రోజుల్లో పెద్ద ఐటి కంపెనీలు తీసుకువస్తామని, అందరికీ ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు వచ్చే వరకు స్థానిక యువతీ, యువకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాట్రు బాలు, మాగంటి హేమసుందర్, ముమ్మిడి చింతయ్య, సందిగం బాబి, కరణం పెద్దిరాజు, దాసరి అంజనేయులు, స్థానిక కూటమి నాయకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత ఉపాధికి తొలి అడుగు

◆ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో 18న మెగా జాబ్ మేళా



దర్శి (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల 18న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 32 కంపెనీలు పాల్గొననున్నాయని, వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేపట్టామని తెలియజేసారు. ఈనెల 18వ తేదీ దర్శి లోని పీటీఎస్ కన్వెన్షన్ హాల్ నందు జాబ్ మేళా జరగనున్నట్లు గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, బీటెక్ తదితర కోర్సులు పూర్తయిన నిరుద్యోగ యువకులు రెస్యూమ్, సర్టిఫికెట్ ల జిరాక్స్ లు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో లతో హాజరుకావాలన్నారు. దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు.

# పంతం వీడిన నరసింహ యాదవ్

◆వైసీపీ దుష్ట పాలనను అంతం చేసిన ప్రజాతీర్పు

◆ఐదేళ్లుగా తిరుపతిలో టీడీపీ నాయకుల కుటుంబ సభ్యులకు శ్రీవారి దర్శనాలకు అనుమతించని వైసీపీ

◆నేడు శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న నరసింహ యాదవ్

తిరుపతి, చైతన్యరథం: ఎట్టకేలకు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ శనివారం తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. గత ఐదు ఐదేళ్లుగా వైసీపీ దుష్టపాలనపై నిరసనబూనిన అలన శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లలేదు. అయితే పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు వచ్చినప్పుడు మాత్రమే వారి ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. మిగిలిన రోజులలో తాను దర్శించుకునేందుకు అవకాశం ఉన్నా వైకాపా పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలకు నిరసనగా దీక్షబూని శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లలేదని నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తన 40వ పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా వకుళామాత అమ్మవారిని దర్శించుకొని, అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నామన్నారు. ఈ ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంపై పూనిన దీక్ష నేటితో విరమింప చేశానని నరసింహా యాదవ్ అన్నారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్ని, దేవాలయ ఆస్తులను తన ఇష్టం వచ్చినట్లు వాడుకున్నారని దీనితో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేంతవరకు దైవదర్శనానికి వెళ్లకూడదని శ్రీవెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నానని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా మూడు నెలలుగా దర్శనానికి వెళ్లలేదని, అయితే తన పెళ్లి రోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలసి శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

చైతన్యరథం




# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నగరానికి వరద

◆ బుడమేరుకు పడిన గండ్లు పూడ్చకుండా వదిలేసిన జగన్ ప్రభుత్వం

◆ మండిపడ్డ కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బుడమేరుకు పడిన గండ్లను పూడ్చకపోవడం వల్లే ఇప్పుడు బుడమేరు నీరు ఇళ్ళలోకి వచ్చిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుడమేరుకు పడిన గండ్లు అన్ని పూడ్చించారని ఆమె తెలిపారు. శనివారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ ఫిటింగేల్పేట చర్చిలో వరద బాధితులకు సహాయం చేసే కార్యక్రమం జరిగింది. కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ హజరై బాధితులకు సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె అనురాధ మాట్లాడుతూ... కృష్ణానదికి, బుడమేరుకు వరద రావడం గత ప్రభుత్వ వైఫల్యాల వల్లనే జరిగిందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని సహాయం చేయడమే కాకుండా వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలబడ్డారని చెప్పారు. వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు చేయడమే కాకుండా రహదారులపై వరద నీరు తగ్గిన తర్వాత ఇంటి పరిసరాల్లో, సెల్లార్లో నిల్వ ఉన్న నీటిని కూడా ప్రభుత్వమే తొలగించిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. వరద బాధితులకు చెందిన పాడైన ఎలక్ట్రికల్ సామాగ్రిని సైతం రిపేరు చేయించేలా తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు తోడుగా దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలబడటం సంతోషించదగిన విషయమన్నారు. వరద బాధితులకు కొమ్మినేని వాణి-వేణు, కొత్తపల్లి నాగ మౌనికలు 200 కుటుంబాలకు దుప్పట్లు, కండువాలు, చీరలు, లుంగీలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ... వర్షాల కారణంగా ఇబ్బందులు పడిన బాధితులకు సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద సహాయ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జాస్తి లక్ష్మిపతి, మల్లెల రామకృష్ణ, నారు రామారావు, మెరకనపల్లి నాగేశ్వరరావు, తంగిరాల బాలు, దేవపొంగు కృపారావు, మల్లవరపు జ్యోతి, జంతిక నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లంక గ్రామాలను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

◆ లంక గ్రామాలు పూర్వస్థితికి వచ్చేవరకు మీతోనే ఉంటా

◆ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): లంక గ్రామాలను పూర్వస్థితికి వచ్చేవరకు పూర్తి స్థాయిలో ఆదుకుంటామని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. తోట్ల వల్లూరు మండలం పాముల లంక గ్రామంలో తన సొంత నిధులు మరియు దాతల సహకారంతో రూ.10 లక్షలు ఖరీదు చేసే 2000 కిట్లను పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాముల లంక మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... ఇప్పటివరకు ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో వరద బాధితులకు భోజన ఏర్పాట్లు, పశువులకు గడ్డి ఏర్పాటు చేశామని, రాబోవు రోజులో నష్టపోయిన ఇళ్లకు పొలాలకు పంట నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇప్పిస్తామన్నారు. పాముల లంక గ్రామస్తుల చిరకాల కోరిక అయినా కాజ్ వే ను త్వరలోనే నిర్మాణం చేసి తీరుతామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డ్రోన్ సర్వేను కూడా పూర్తి చేయడం జరిగిందని, ఈ సందర్భంగా పాముల లంక గ్రామ ప్రజలు విద్యుత్ టవర్లు కావాలని చెప్పగా, రాబోయే రోజుల్లో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి టవర్ల నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. శనివారం పాముల లంక, తుమ్మలపచ్చిక లంక, పిల్లివాని లంక, పొట్టి దిబ్బలంకలో ప్రజలకు 800 కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగుదేశం నాయకులు వల్లూరుపల్లి గణేష్, నక్కలపూడి మురళి, పాముల శ్రీనివాసరావు, పాముల ప్రకాష్ రావు, పాముల కోటేశ్వరరావు, వీరంకి పరుశు రాం, వల్లూరు రాంబాబు, దేవరపల్లి అనిల్, వీరంకి వరహాలరావు, కళ్ళం వంశీకృష్ణారెడ్డి, చక్క ఉదయ్ భాస్కర్, గోళ్ళ శివ, నీలాపు సురేంద్ర, డొక్కు శివ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరను పారిశ్రామికంగా అభివృద్ధి చేయండి

◆ కేంద్ర మంత్రి కుమారస్వామిని కోరిన టీడీపీ నేత గుండుమల తిప్పేస్వామి

బెంగళూరు (చైతన్యరథం) : వెనుకబడిన మడకశిరను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కుమారస్వామిని టీడీపీ నేత గుండుమల తిప్పేస్వామి కోరారు. శనివారం ఆయన బెంగళూరులోని జె.డి.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వెనుకబడిన మడకశిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే, వలసలు నివారించి, నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషి చేయాలని కోరారు. మడకశిర మండలం ఆర్.అనంతపురం వద్ద ఇప్పటికే ప్రభుత్వం సేకరించి ఏపిఐఐసి ఆధ్వర్యంలో ఉన్న 1600 ఎకరాల పారిశ్రామికవాడలో భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అగళి మండలం, గాయత్రీ కాలనీ వద్ద అందుబాటులో ఉన్న 3000ఎకరాల ప్రభుత్వ భూమిలో కూడా భారీ పరిశ్రమలు నెలకొల్పి మడకశిర నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని కోరారు. కుంచిటిగ వక్కలిగ, వీరశైవ లింగాయత్, మరియు సాదర కులస్తులను కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చాలని, ఎన్నో ఏళ్లుగా వాల్మీకి కులస్తులకు కలగా నిలిచిపోయిన ఎస్టీ జాబితాలో పునరుద్ధరణకు తోడ్పాటునందించాలని కోరినట్లు గుండుమల వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి కుమార స్వామి సానుకూలంగా స్పందించారని తెలిపారు. వీలైనంత త్వరలో మడకశిర ప్రాంతంలో భారీ పరిశ్రమలు స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామని ఖచ్చితమైన హామీ ఇచ్చారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యదక్షత, ఆయన ముందుచూపును కుమారస్వామి కొనియాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం చిక్క నాయకనహళ్లి ఎమ్మెల్యే సిబి సురేష్ బాబు , పావగడ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, సిరా అభ్యర్థి ఉగ్రేష్ గౌడ , తుమకూరు జిల్లా జెడిఎస్ అధ్యక్షులు అంజినప్ప,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మడకశిర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.




# జగన్‌రెడ్డిది దుర్మార్గ ప్రవృత్తి

◆ ప్రకాశం బ్యారేజీని నాశనం చేసి విజయవాడను ముంచేయాలని కుట్ర పన్నాడు

◆ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ధ్వజం

జగ్గయ్యపేట, చైతన్యరథం: ప్రకాశం బ్యారేజీని నాశనం చేసి విజయవాడను ముంచేయాలని కుట్ర పన్నిన దుర్మార్గుడు జగన్ అని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. జగ్గయ్యపేటలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ విజయవాడలో అనేక లక్షల మంది ఇళ్లు నీటమునిగి ఏ మాత్రం బయటకు రాలేని పరిస్థితుల్లో ఓపక్క సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతుంటే.. మరోపక్క ఏమాత్రం కూడా ప్రజల పట్ల బాధ్యత లేని వైసీపీ నాయకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలందరికీ తెలుసన్నారు. జగన్ నాయకత్వంలో వైసీపీ నాయకులు ఇనుప బోట్లతో ప్రకాశం బ్యారేజీనే నాశనం చేసే దుర్మార్గమైన రాజకీయ వికృత క్రీడకు పాల్పడడం దారుణమని మండిపడ్డారు. ఈ బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రాఘురాం అనుచరులు, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులకు చెందినవని అన్నారు.

గుంటూరు జిల్లా ఉద్దండరాయునిపాలెం వద్ద ఆరోజు ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించి వరద వచ్చిన తరువాత గొల్లపూడి రేవు వద్ద ప్లాస్టిక్ తాడుతో కట్టిన దానిని చూస్తేనే వారి దుర్మార్గ ఆలోచన ఏమిటో అర్థం చేసుకోవచ్చున్నారు. వరద ధాటికి ఈ బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీకొని దెబ్బతింటే వందల గ్రామాలను ముంచేయాలని, తరువాత ప్రభుత్వ వైఫల్యమంటూ ప్రచారం చేసుకోవచ్చునే దుర్మార్గపు క్రీడకు పాల్పడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వరద ముంపు బాధితులకు మెరుగైన పరిహారం అందిస్తాం

◆ పాడి రైతులకు పశుగ్రాసాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): నందివాడ మండల పరిధిలోని వరద ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు మెరుగైన పరిహారం అందించేలా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వరద ప్రభావంతో ఏర్పడిన గడ్డి కొరత కారణంగా... మండలంలోని పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న 5.5 మెట్రిక్ టన్నుల పశుగ్రాస పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిన లింగాల గ్రామంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద లింగాల, చిన్న లింగాల, చేదుర్తిపాడు, ఓద్దుల మెరక, అరిపిరాల, ఇలపర్రు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు 220 పశుగ్రాస బస్తాలను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. వరద ప్రభావంతో ప్రజలు సర్వం కోల్పోయారని, పశువులకు గ్రాసం కొరత రాకుండా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. గ్రామాల్లో వరద ప్రభావం తగ్గడం మంచి విషయమని..... వరద అనంతరం ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దావేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు చాట్రగడ్డ రవి, తాతినేని మురళి, కలపాల భద్రరావు, గగ్గా రామారావు, నాగరాజు, కుంటం రాజు, దాసం రాంబాబు, యలమంచిలి సతీష్, కాకరాల సురేష్, అట్లూరి వెంకటరమణ , పశుసంవర్ధక శాఖ అధికారులు, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.





జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో పరిసరాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం ఉదయం సందర్శించారు. డిపోలో పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు, ప్లాట్ ఫామ్, ఆర్టీసీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మొక్కలు నాటారు.